
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



రంగారెడ్డి
16
సోమవారం 28 ఆగస్టు 2017

బీడీఎల్‌లో రాకెట్ మోటార్ స్టాటిక్ టెస్ట్ ఫెసిలిటీ భవనాలను ప్రారంభించిన

అరుణ్ జైట్లీ



మెయిన్‌లో

ఉమ్మడి జిల్లా సమన్వయ సమితిల ఏర్పాటు ఇన్‌చార్జిగా

మంత్రి మహేందర్‌రెడ్డి



వార్త 16లో

ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత



- ఏజెంట్ ఆపరేటర్ వద్ద కిలో 233 గ్రాముల గోల్డ్ సీజ్
- దుబాయ్ కేంద్రంగా రవాణా చేస్తున్నట్టు గుర్తించిన అధికారులు
- విద్యుత్ ఉపకరణంలో దాచిపెట్టి తెచ్చిన బంగారం

వార్త 3లో

ఆదర్శం

- తన కళ్లతో మరొకరికి చూపునిచ్చిన ఆదర్శ్
- ముగిసిన విద్యార్థి అంత్యక్రియలు
- కొంగరకలాన్‌లో విషాదఛాయలు

- వివరాలు 3లో..



సీపీఎస్ రద్దుకు..

మరో ఉద్యమం



- 31న జిల్లాలో భారీగా బైక్‌ర్యాలీలు
- సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం
- కలెక్టరేట్ ముట్టడి, నల్లబ్యాడ్జీలతో నిరసన
- విజయవంతం చేసేందుకు సన్నాహాలు

సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధమయ్యాయి. కంట్రిబ్యూటరీ (సీపీఎస్) పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ... 31న జిల్లాలో భారీ బైక్ ర్యాలీతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయనున్నారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేరోజున పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ వద్ద సామూహిక ధర్నాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.



సీపీఎస్ రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు (ఫైల్)

9లో



ప్రాణం పోసుకున్న

మెట్ట పంటలు

- చిరుజల్లులతో ఆశాజనకంగా చేలు
- గణనీయంగా పెరిగిన సాగు

- వివరాలు 9లో..

అమాత్యుని హామీలు

నీటి మూటలేనా?

జిల్లాలో ఆర్టీసీ డిపోల నిర్మాణాలు, బస్‌స్టేషన్ల ఆధునికీకరణ, విస్తరణ పనులు అడుగు ముందుకు పడటం లేదు. రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ సరైన సదుపాయాలు కల్పించ లేకపోతుంది. చేవెళ్ల, శంషాబాద్ పట్టణంలో బస్‌డిపోల నిర్మాణాలు కలగానే మిగిలిపోయాయి. ప్రభుత్వాలు మారుతున్నా.. పాలకులు మారుతున్నా.. బస్‌డిపోలు మాత్రం ఏర్పాటు కావడం లేదు. షాద్‌నగర్ బస్‌స్టేషన్ విస్తరణకు నోచుకోవటం లేదు. కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లిలో బస్‌స్టేషన్లు ఏర్పాటు కావడం లేదు. శంషాబాద్, చేవెళ్ల బస్‌స్టేషన్లు విస్తరణకు నోచుకోవడం లేదు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చడం లేదు.



16లో

- చేవెళ్ల, శంషాబాద్‌లో బస్ డిపో ఏమైంది..?
- విస్తరణకు నోచుకోని షాద్‌నగర్ బస్‌స్టేషన్
- బస్టాండ్‌కు నోచుకోని కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల
- చాలీచాలని బస్సులు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు తుక్కుగూడలో 'బీజేపీ కిసాన్‌మోర్చా రైతు పంచాయతీ'

మహేశ్వరం : రైతు సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మహేశ్వరం మండలాధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. నేడు మండలపరిధిలోని తుక్కుగూడలోగల సత్యనారాయణ గార్డెన్‌లో నిర్వహించబడే బీజేపీ రంగారెడ్డి జిల్లా కిసాన్‌మోర్చా రైతు పంచాయతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావుతోపాటు పలువురు ముఖ్య నేతలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

సమస్యల వలయంలో వసతిగృహం


శిథిలావస్థలో మహేశ్వరం బీసీ వసతి గృహం


డోర్లు లేకుండా అధ్వానంగా ఉన్న బాత్‌రూంలు

- శిథిలావస్థలో భవనం.. తాగునీటికి కటకటే..
- బాత్‌రూంలు, కిటికీలు లేక ఇబ్బందులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఇబ్బందుల్లో మహేశ్వరం బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులు

మహేశ్వరం : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు చెబుతున్న మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందనడానికి మహేశ్వరం బీసీ బాలుర వసతి గృహమే నిదర్శనం. 3 నుంచి 10వ తరగతి వరకు సుమారు 120మంది విద్యార్థులు ఈ హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. వసతిగృహం మాత్రం చినుకుపడితే దాదాపు రూములన్నీ కురుస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా వసతి గృహంలో తాగునీటిబోరు, బాత్‌రూంలు, రూములకు కిటికీలు వంటి సమస్యలు చాలానే ఉన్నాయి. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిదులకు నివేదికలు సమర్పించినా ఫలితం లేకుండాపోయింది. దీంతో సమస్యలపై ఎవరూ స్పందించకపోవడంతో వసతి గృహంలో ఉండలేమని విద్యార్థులు అంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న భోజనవసతి బాగున్నప్పటికీ.. ఎప్పుడు కూలుతుందో తెలియని భవనంలో ఉండటానికి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ వసతిగృహం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉంది. ప్రతిరోజు ఎంతోమంది మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు ఈ వసతిగృహం ముందునుంచే వెళ్తుంటారు. అయినప్పటికీ హాస్టల్ గురించి ఎవరూ పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మహేశ్వరం బీసీ వసతిగృహంలో మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు మేలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

'ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు కాలం దగ్గర పడింది'



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రమోహన్

మహేశ్వరం : అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరకొచ్చాయని సీపీఎం జిల్లా కోర్ కమిటీ సభ్యుడు చంద్రమోహన్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని పోరండ్ల గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి అలువాల రవికుమార్ అధ్యక్షతన జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. దేశంలో కోటి ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోదీ, రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న కేసీఆర్ లోపాయికారి ఒప్పందంతో ప్రజలను మోసం చేస్తున్నారే తప్ప.. మరోటి లేదని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలైనా నేటికీ దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. కెసీఆర్ కుటుంబం రాచరిక పాలనను సాగిస్తుందన్నారు. తెలంగాణ కేజీ టూ పీజీ ఉచితవిద్య, దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ లాంటి పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ఎన్ని ఎత్తులు వేసినా ప్రజలు నమ్మే యోచనలో లేరన్నారు. ప్రజలను మోసం చేయాలని చూస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ ప్రజలకు ఇచ్చిన జన్‌దన్ ఖాతాల్లో నగదు వ్యవహారంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. సీపీఎం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు డి. రామచందర్, మండల కార్యదర్శి అలువాల రవికుమార్, ఎ.కుమార్, జంగయ్య, గణేష్, యాదగిరి , ఎం. మహేందర్‌లతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

18ఏళ్లు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి


ఓటర్ కార్డ్ నమోదు చేస్తున్న తహసీల్దార్

శంషాబాద్‌రూరల్: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్‌కార్డ్ నమోదు చేయించుకోవాలని అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, తహసీల్దార్ జి.సురేష్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలపరిధిలోని గొల్లపల్లి, మల్కారం, పాల్మాకుల, మదన్‌పల్లి, ఘన్సీమియాగూడ, గండిగూడ, ముచ్చింతల్, పెద్దషాపూర్, బహదూర్‌గూడ, కొత్వాల్‌గూడ గ్రామాల్లో జరిగిన బూత్ లెవల్ ఓటర్‌కార్డ్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఓటరు కార్డ్ నమోదు మూడుదశల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఒకటోది 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌కార్డ్ నమోదు. రెండోది చనిపోయిన వ్యక్తుల ఓటర్‌కార్డ్‌ను తొలగించడం. మూడోది ఓటర్‌కార్డ్‌లో అక్షర దోషాలు సరిచేయడం జరుగుతోంది. మీ ఇంటి వద్దకే బూత్ లెవల్ ఆఫీసర్ వచ్చి ట్యాబ్‌లో ఓటర్‌కార్డ్ నమోదు చేస్తారని చెప్పారు. ఇప్పటికే శంషాబాద్ మండలంలో 40బూత్ కమిటీల్లో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో ఓటర్ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గొల్లపల్లిలో ఆదివారం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కె.చంద్రారెడ్డి ఇంట్లో ఓటర్ కార్డ్ నమోదు నిర్వహించారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలు అందుబాటులో ఉండి తమ ఓటర్ కార్డ్‌ను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు, ఆర్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు

'పేదల అభ్యున్నతికి టీడీపీ అండ'


టీడీపీలో చేరుతున్న బీజేపీ కార్యకర్తలు

కందుకూరు : బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి టీడీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఇ.రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎగ్గిడి సత్తయ్య అధ్యక్షతన మండలపరిధిలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ కార్యకర్తలు టీడీపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుపేదల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వెనుకబడిన కుటుంబాల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో పెద్దపీట వేసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమలో నాయకులు మల్లేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి'


క్రీడాకారులతో మాజీ ఉపసర్పంచ్ రాజు

కందుకూరు : గ్రామీణ క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహమందించాలని ఆకులమైలారం మాజీ ఉపసర్పంచ్ జి.రాజు కోరారు. శనివారం రాత్రి ఆకులమైలారం ప్రో కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంబించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడల్లో రాణిస్తూ, జాతీయస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ పోటీల్లో 10 జట్లకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.జంగయ్య, ఆర్.సురేష్, మహేష్, పి.శ్రీనివాస్, ఎ.రాజు పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్యనందించడమే స్వేరోస్ లక్ష్యం'


కమిటీ సభ్యులతో జయసింహ

శంషాబాద్‌రూరల్ : పేదలకు నాణ్యమైన విద్యనందించడమే స్వేరోస్ లక్ష్యమని ఆ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల జయసింహ అన్నారు. ఆదివారం మండలపరిధిలోని నర్ఖూడ అనుబంధ గ్రామమైన చౌదరిగూడలో ఆయన పర్యటించారు. అనంతరం స్వేరోస్ గ్రామకమిటీని నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే విధంగా స్వేరోస్ కమిటీ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అందుకే గ్రామగ్రామాన స్వేరోస్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామంలో విద్య ఎలా సాగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలిస్తారన్నారు. ఇప్పటికే స్వేరోస్ సంస్థ ప్రపంచం గుర్తించే విధంగా విద్యార్థులను తయారు చేసిందని చెప్పారు. ఒకప్పుడు గురుకుల పాఠశాలల్లో చదువుకోవాలంటే భయపడేవారు. ఇప్పుడు ప్రయివేట్ పాఠశాలల నుంచి గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారన్నారు. చౌదరిగూడ గ్రామకమిటీ అధ్యక్షుడిగా ఎం.రమేష్, ఉపాధ్యక్షుడిగా బి.లక్ష్మణ్‌ను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్వేరోస్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'పిల్లలకు టీకాలు వేయించాలి'


విద్యార్థులకు టీకాలు వేస్తున్న ఇస్తారి

శంషాబాద్‌రూరల్ : చిన్న పిల్లలకు వ్యాధులు రాకుండా రుబెల్లా టీకాలు వేయించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండు ఇస్తారి అన్నారు. శనివారం సుల్తాన్‌పల్లిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రుబెల్లా రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. శని, ఆదివారాల్లో విద్యార్థులకు, చిన్నపిల్లలకు పాఠశాలల్లో, ఇంటి వద్ద రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలు అంగన్‌వాడీటీచర్లు వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ భూషణం, ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, సిద్దులు, వీరాచారి, అంగన్‌వాటీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి గేదె మృతి

ఆమనగల్లు: మండలంలోని మంగళపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని చింతలపల్లిలో ఆదివారం బావిలోపడి గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన భాస్కర్ అనే రైతు పొలంలో పశువులను మేపుతుండగా ప్రమాదవశాత్తు బావిలో గేదె పడి మృతిచెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని బాధిత రైతు భాస్కర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధిత రైతు భాస్కర్ కోరాడు.

ఎమ్మెల్సీ విస్తృత పర్యటన

మాడ్గుల: మండలంలో ఆదివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. సుద్దపల్లిలో ఇటీవల మరణించిన గీతాకార్మికుడు రామస్వామి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకుడు కృష్ణయ్య తండ్రి సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలలో నాయకులు సూదిని రాంరెడ్డి, మోహన్ రెడ్డి, దేవయ్య గౌడ్, లాలయ్య గౌడ్, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, హన్మంత్‌రెడ్డి, శ్రీను సర్పంచ్‌లు వెంకటేశ్వర్లగౌడ్, అన్నెబోయిన్‌పల్లి సర్పంచ్ రాంరెడ్డి పాల్గొన్నారు.

'దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి'

● బీజేపీ రాష్ట్ర శాసనసభ పక్ష నేత కిషన్‌రెడ్డి


భూమి పూజ చేస్తున్న కిషన్‌రెడ్డి

కందుకూరు: దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని బీజేపీ శాసనసభ పక్ష నేత గంగాపురం కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం స్వగ్రామమైన తిమ్మాపురంలో గల రామాలయం పక్కన రూ.35లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో 16 సంవత్సరాల క్రితం రామాలయ నిర్మాణం జరిగిందన్నారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా సొంత నిధులతో భజనమండలి భవనాన్ని నిర్మాణంకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఐదు నెలలో భవన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, స్థానిక సర్పంచ్ హరిత, ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్యయాదవ్, దేవేందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, నాయకులు మంద పాండు, పున్న బిక్షపతి, లక్ష్మినర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, కవిత, జనార్ధన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నిమ్మ అంజిరెడ్డి పాల్గొన్నారు.

'మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి'


మాట్లాడుతున్న సంఘం నాయకులు

శంషాబాద్: మున్నూరుకాపుసంఘం సభ్యులందరు ఐక్యంగా ఉండాలని జిల్లా మున్నూరుకాపు మహాసభలో రాష్ట్ర నాయకులు వినయ్‌కుమార్, దేవయ్యలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా మున్నూరుకాపు మహాసభ జరిగింది. సభలో వారు మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం సభ్యులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలన్నారు. ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలని కులసంఘం సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తీసుకొని గెలుపొందాలన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో కులసంఘం కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు సహాయం అందించాలని చెప్పారు. మూన్నూరుకాపు సంఘంలో పేదలను గుర్తించి వారికి చేయూతనిచ్చి ఆర్థికంగా, ఉద్యోగపరంగా ఎదిగేలా చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమురేటి రాములు, పుట్టంపురుషోత్తం, మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, జడ్పీటీసీ సతీష్, శ్రవణ్‌కుమార్,ప్రసాద్, జ్ఞానేశ్వర్, ఇంధ్ర, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :
కేజీబీవీ టీచర్లు, ఉద్యోగులు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న ఈ ధర్నాకు జిల్లాలోని కేజీబీవీ టీచర్లు, ఉద్యోగులు హాజరు కావాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు.

వెనుకబడిన రెడ్డి కుటుంబాలకు అండగా నిలవాలి

● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి
● వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: ఆర్థికంగా వెనుబడిన పేద రెడ్డిల కుటుంబాల అభివృద్ధికి, వారి పిల్లల విద్యాభివృద్ధికి విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్న రెడ్డి కుల బాంధవులు చేయూతనందించి ప్రోత్సహించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పాలమూరు రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం శ్రీశైలం-హైద్రాబాద్ రహదారి పై గల తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో జరిగింది. తాలుకా అధ్యక్షుడు తలసాని లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమంతో పాటు పేద రెడ్ల కుటుంబాలకు కూడా చేయూతనందించి ఆదుకుంటుందని అన్నారు. సమాజ సేవలో పాలమూరు రెడ్డి సేవాసమితికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రెడ్డి కులస్దులకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తుందన్నారు. ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది రెడ్డి కులస్థులు ఆర్థికంగా వెనకబడి వారి బాధలను వారిలోనే దిగమింగుకుని బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి కులస్థులకు కళ్యాణలక్ష్మి పథకం వర్తింపజేసేందుకు ప్రభుత్వం ఈబీసీ సర్టిఫికెట్లు ఇవ్వకూడదని మెలిక పెట్టిందని, వచ్చే అసెంబ్లీ సమావేశాలలో దీనిపై చర్చించి సానుకూలంగా జీవో వచ్చే విధంగా విషయాన్ని ప్రస్తావిస్తానన్నారు. ఈజీఎస్ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తిలో నిర్మించే రెడ్డి సేవా సమితి కమ్యూనిటీ భవనానికి 10 లక్షల ఏసీడీపీ నిధులు మంజూరు చేస్తానని వంశీచంద్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి, వంశీచంద్‌రెడ్డిలను సమితి సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ విజితారెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, జిల్లా, తాలూకా నాయకులు సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, పావనీరెడ్డి, వసంతరెడ్డి, బండెల రాంచంద్రారెడ్డి, డాక్టర్ హరికాంత్, శ్రీలత, మాదవరెడ్డి, ఎమ్మెల్యే సతీమణి అశ్లేషారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రఘుపతిరెడ్డి, భూపతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, భగవాన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్‌రెడ్డి, జగత్ రెడ్డి తదితరులు ఉన్నారు .

ముగిసిన విద్యార్థి అంత్యక్రియలు

ఆదిభట్ల: సరూర్‌నగర్ మండలం నాదర్‌గుల్‌లోని డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో అనుమానాస్పద స్థితిలో శనివారం మృతిచెందిన ఆరవ తరగతి విద్యార్థి ఆదర్శ్(11) అంత్యక్రియలు కొంగర కలాన్ గ్రామంలో ఆదివారం ముగిశాయి. నిన్నటి వరకు ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా తిరిగిన కుర్రాడు ఆకస్మాత్తుగా మృత్తిచెందడం పట్ల గ్రామంలో ఒక్క సారిగా విషాధచాయలు అలుముకున్నాయి. తెలంగాణకు సంబంధించిన పాటలు పలు వేదికలపై పాడి అందరి చేత ఔరా అనిపించుకున్న ఆదర్శ్ గొంతు ఇక లేదు అనే చేదు నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థి లేకపోయినప్పటికి తన కళ్లతో మరోసారి ఈ ప్రపంచాన్ని చూడబోతుండటం పట్ల గ్రామస్తులు ఒకింత గర్వం వ్యక్తం చేస్తూన్నారు. కొడుకును కోల్పోయిన ఇంతటి విషాధంలోనూ కొడుకు కళ్లను ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి అందించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన తల్లిదండ్రుల ఔదార్యం గుండె నిబ్బరాన్ని గ్రామస్తులు కొనియాడుతున్నారు. కాగా పాఠశాలలో అనుమానాస్పద స్థితిలో శనివారం మృతిచెందిన విద్యార్థి అస్వస్థతకు గురైన సందర్భంలో పాఠశాల యాజమాన్యం సరైన రీతిలో స్పందించలేదని విద్యార్థిని మోటరు సైకిల్‌పై ఆస్పత్రికి తరలించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని కేసును ఆదివారం దర్యాప్తు ప్రారంభించారు. సర్కిల్ ఇన్సిపెక్టర్ గొవిందరెడ్డి సదరు పాఠశాలను సందర్శించి సీసీ కెమెరా పుటేజ్‌లను పరిశీలించారు. అందులో విద్యార్థి బ్యాగు తెచ్చుకొవడానికి పై అంతస్థులోకి వెళ్లిన ఐదు నిమిషాల లోపు యాజమాన్యం స్పందించి ప్రాథమిక చికిత్స ప్రారంభించడంతోపాటు కేవలం పది నిమిషాల వ్యవధిలోనే పాఠశాలకు చెందిన ఓమిని వ్యాన్‌లో నగరంలోని కామినేని ఆస్పత్రికి తరలించినట్లు సీసీ టీవిలో నమోదైనట్లు సీఐ తెలిపారు. కాగా విద్యార్థి అస్వస్థతకు గురైన క్షణమే తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు పాఠశాల యాజమాన్యం సెల్‌ఫోన్ రికార్డులు కూడా అందించినట్లు తెలిసింది. ఆదర్శ్‌కు మొదటి నుంచి హృదయ సంబంధమైన సమస్య ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థి తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని తల్లిదండ్రులకు అప్పగించడంతో అంత్యక్రియలు ముగిసినట్లు ఆయన తెలిపారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన


నృత్యప్రదర్శన చేస్తున్న నిత్యా నందకుమార్

మొయినాబాద్: పచ్చటి చెట్లు.. ఆహ్లాదకరమైన వాతవరణం.. సాయంకాల సమయంలో గల్లు గల్లు మనే మువ్వల సవ్వడులతో ఓ కళాకారిణి చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.. కూచిపూడి నృత్యంపై ఉన్న ఆసక్తితో విదేశాల నుంచి ఇక్కడకు వచ్చిన ఆమె నెల పాటు ఓ ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి వద్ద శిక్షణ పొందిన ఆమె చేసిన నాట్య ప్రదర్శనకు సభికులు మంత్ర ముగ్దులయ్యారు. ఈ నృత్య ప్రదర్శన నగర శివారులోని మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి, నృత్యకళాభారతి అవార్డు గ్రహీత సరళాకుమారి మండల పరిదిలోని రెడ్డిపల్లి సమీపంలో కూచిపూడి నాట్యం నేర్పించేందుకు తన వ్యవసాయ క్షేత్రమైన రుద్రాని వనంలో కూచిపూడి నాట్య స్థల్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ కూచిపూడి శిక్షణ ఇచ్చి ఎంతో మంది కళాకారులను తయారు చేయాలన్నది ఆమె లక్ష్యం. అయితే అమెరికాలో ఉంటున్న నిత్యా నందకుమార్‌కు కూచిపూడి నృత్యం అంటే ఎంతో ఆసక్తి ఉంది దాంతో ఈ శిక్షణా కేంద్రం గురించి తెలుసుకున్న ఆమె నెల పాటు ఇక్కడ శిక్షణ పొందింది. శిక్షణా కేంద్రంలో నృత్యం నేర్చుకున్న ఆమె ఆదివారం మెదటి ప్రదర్శన ఇచ్చింది. ఆమె ఇచ్చిన ఈ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. నెల రోజుల్లోనే శిక్షణ పొంది మంచి ప్రదర్శన ఇచ్చిన నిత్యా నందకుమార్‌తో పాటు శిక్షణ ఇచ్చిన సరళాకుమారిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సరళాకుమారి మాట్లాడుతూ 1977 నుంచి 1990 వరకు అనేక ప్రదర్శనలు ఇచ్చినట్లు చెప్పారు. 1983లో 24 గంటల పాటు నిర్విరామంగా నాట్య ప్రదర్శన చేసి ప్రపంచ రికార్డు సాధించినట్లు చెప్పారు. కూచిపూడి నాట్యం నేర్పించేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని గురుకులంలా తయారు చేస్తానని చెప్పారు.

'30న మండల సమావేశం'

తలకొండపల్లి: తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 30న మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసాచార్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.



షాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడి నిమజ్జనం సందర్భంగా ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని చేవెళ్ల సీఐ గురువయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అన్నిదానాల్లో కంటే అన్నదానం చాలా గొప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మీరాజేందర్, ఎంపీపీ పట్నం జ్యోతి రవికుమార్, వైస్ ఎంపీపీ శివకుమార్, సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు. -షాబాద్

పూల తోటలవైపు రైతుల చూపు

● ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత సాగు

చేవెళ్ల రూరల్ : వానదేవుడు కరుణిస్తే పంటలు పండి కర్షకుల జీవితాల్లో వెలుగు నిండుతుంది. కొన్నేళ్లుగా వర్షాలు అంతంతమాత్రంగానే కురువడంతో పంటలు సక్రమంగా పండక రైతులు క్రమంగా కూరగాయాలు, పూల తోటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. వర్షాధార పంటలైన మొక్కజొన్న, జొన్న, కంది పంటలపై క్రమక్రమంగా రైతుల ఆసక్తి తగ్గిపోతోంది. దీంతో వరిసాగు క్రమంగా తగ్గిస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల్లో చాలామంది రైతులు పూలతోటలపైనే ఆసక్తి చూపిస్తున్నారు. పూలతోటలు సాగుచేయడానికి రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు మరింత వేగంగా అందిస్తే పూలు సాగు చేసేందుకు రైతులు ఎంతో ఆశచూపుతున్నారు. ఇప్పటికే మండంలోని చేవెళ్ల, పలుగుట్ట, కందవాడ, పామెన, చనువల్లి, ఆలూర్, అంతారం, కౌకుంట్ల, మాల్కాపూర్, మొయినాబాద్ మండలంలో కనకమామిడి, ఆజీజ్‌నగర్, తోల్‌కట్ట, పెద్దమంగళారం, రెడ్డిపల్లి, చిన్నమంగళారం, నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, శంకర్‌పల్లి మండంలో ప్రొద్దటూర్, మోకిల, సింగపూర్, రావులపల్లి, పర్వేద, ఎల్వర్తి, రామంతపూర్, జొన్నవాడ తదితర గ్రామాల్లో పూలు సాగు చేసి నిత్యం మార్కెట్‌కు పూలను తరలిస్తు మంచి లాభాలను అందిపుచ్చుకుంటున్నారు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మార్కెట్‌లో పూల ధరలు కలిసి వచ్చే అవకాశం ఉందని పలువురు రైతులు వివరిస్తున్నారు.



రైతులు సాగు చేసిన పూల తోట

అవగాహన కల్పించని అధికారులు

ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ అధికారులు నియోజకవర్గంలో ఎక్కడా కూడా అవగాహన కల్పించడం లేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు ఆరుతడి పంటలపై మొగ్గు చూపడం లేదు. భూమిలో నీటి మట్టం దాదాపు 400 మీటర్ల లోతుకు పడిపోయింది. రైతులు బోర్లు వేసినా అనుకున్నంత నీరు రావడం లేదు. దీంతో గ్రామాల్లో రైతులకు కూరగాయలు, పూల సాగుపై అవగాహన కల్పించి, బిందుసేద్యం పైపులను అందిస్తే సాగుపై మరింత మంది రైతులు దృష్టి సారిస్తారని ఆయా గ్రామాల రైతులు పేర్కొటున్నారు.



పూల సాగుతోటలకు సబ్సిడీ ఇవ్వాలి

ప్రభుత్వం పూలను సాగు చేసే రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందించాలి. పూల మొక్కను నాటిన నాటి నుంచి పూలు పూసే వరకు నీరు అవసరం, ఎకరం భూమిని తడపాలంటే నీరు చాలా అవసరం, పూల తోటల సాగు రైతులను గుర్తించి డ్రిప్ పరికరాలు సడ్సిడీపై ఇవ్వాలి. అధికారులు రైతులను ప్రోత్సహించాలి.

-గోపాల్‌రెడ్డి, రైతు మల్కాపూర్



చాలా కాలంగా పూలు సాగు చేస్తున్నాను

చాలాకాలంగా పూలతోటలను సాగు చేస్తున్నాను. ఎకరం బంతిని నాటాను. వారం రోజులుగా ప్రతి రోజు పూలు మార్కెట్‌కు తరలిస్తున్నాం. పెళ్లిళ్ల సీజన్, నవరాత్రుల సీజన్‌లో పూలకు మంచి ధర ఉంటుంది. ఇతర పంటలతో పోల్చితే పూల సాగు చాలావరకు రైతుకు ఆర్థికంగా దోహదపడుతుంది.

-మధుసూదన్‌రెడ్డి, రైతు, చేవెళ్ల



నూతన బోరుమోటార్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్

'తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తా'

షాబాద్ : గ్రామంలో తాగునీటి సమస్యతలెత్తకుండా చూస్తానని బొబ్బిలిగామ సర్పంచ్ దేవెందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకు నూతనంగా వేసిన బోరుకు మోటార్ బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా మోటార్ బిగించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మిగిలిపోయిన పనులను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

'గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి'



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

మొయినాబాద్: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పెద్దమంగళారం సర్పంచ్ గీతావనజాక్షి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలో పంచాయతీ నిధులు రూ.2 లక్షలతో చేపడుతున్న అంతర్గత మురుగు కాలువల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాదయ్య, ఉసర్పంచ్ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మి, శోభ, నర్సింహ, రాంచెందర్, నాయకులు సంజీవరావు, కె హన్మంత్ యాదవ్, మగ్‌బూల్ ఉన్నారు.



అప్సర్‌ఖాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

అప్సర్‌ఖాన్‌కు మాతృవియోగం

● పరామర్శించిన మంత్రి మహేందర్‌రెడ్డి

షాబాద్ : మండల టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అప్సర్‌ఖాన్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి ఫాతిమాబేగం అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. అయితే విషయం తెలుసుకున్న మంత్రి మహేందర్‌రెడ్డి వెంటనే షాబాద్‌కు చేరుకుని ఫాతిమాబేగం మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం అప్సర్ ఖాన్‌తో పాటు ఆయన సోదరులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి వెంట స్థానిక జడ్పీటీసీ లక్ష్మీరాజేందర్‌గౌడ్, సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, ఎంపీపీ పట్నం శెట్టిజ్యోతిరవికుమార్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆయూబ్, ఎంపీటీసీ సత్యనారాయణ, పార్టీ సీనీయర్ నాయకులు ఎంఏ మతీన్, రాజేందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, అన్వర్, ఆరీఫ్, ఆబీబ్ తదితరులు ఉన్నారు.

కస్తూర్బా ట్రస్టులో ఉచిత వైద్యశిబిరం

నార్సింగ్: హైదర్షాకోట్ లోని కస్తూర్బా గాంధీ అనాధ ఆశ్రమంలో గాంధీ మెడికల్ కళాశాల 2014 బ్యాచ్ డాక్టర్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారులకు పలు రకాల వైద్యం నిర్వహించి మందులు అందజేశారు. 150 మంది విద్యార్థులకు స్నానం, బట్టల సబ్బులు, బిస్కట్‌లు టూత్‌పేస్ట్‌లు, సానిటరి న్యాప్కిన్స్‌లను అందజేశారు.

రాజకీయ స్వార్థం కోసమే కమిటీల నియామకం

● మండల పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ ఎండి జంగీర్



చేవెళ్ల రూరల్ : రాజకీయ స్వార్థం కోసం మైనారిటీలను అడ్డుపెట్టుకుని కొందరు మైనారిటీ నాయకులు లబ్ధి పొందాలని చూడటం మంచిపద్ధతి కాదని మండల పరిషత్ కో- ఆప్షన్ మెంబర్ ఎండి. జంగీర్ తెలిపారు. ఆదివారం ఆయన చేవెళ్లలో విలేకర్లతో మాట్లాడుతూ... చేవెళ్ల జామమసీదులో నిరుపేద మైనారిటీ యువకులను మభ్యపెట్టేందుకుగాను కమిటీని ఎంపిక చేశారని చెప్పారు. కొందరు మైనారిటీ నాయకులు రాజకీయ స్వార్థం కోసం మసీదులో సమావేశాలు నిర్వహిస్తు యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 21, 22 తాలుకు భూవివాదం కోర్టులో ఉందని. ఇట్టి భూమి వక్ఫ్ బోర్డుదా! మొల్లవానిదా! అనేది నిర్ణయించే అధికారం కోర్టుకే ఉందని తెలిపారు. ఇలాంటి వ్యవహారం బయటపెట్టి డబ్బులు దండుకోడానికే కొందరు మైనారిటీ నాయకులు ఆడుతున్న కుట్రలో భాగమని స్పష్టం చేశారు. మైనారిటీలను మోసం చేసేందుకు గాను కమిటీల పేరుతో మభ్యపెట్టడం మానుకోవాలని ఆయన వారికి హితవు పలికారు.

'బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి'



మాట్లాడుతున్న ట్రస్టు చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పీఎస్ఎస్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ పోటుకూచి పేర్కొన్నారు. పీఎస్ఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పాత మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ సెంటర్‌ను ఎంపీపీ నర్సింహులుతో కలిసి ఆదివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9, 10 తరగతి విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాల తదనంతరం సెంటర్‌కు వచ్చి రాత్రి గం. 8ల వరకు నిర్వహించే ట్యూషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐడీఏ బొల్లారం, మియాపూర్, బీహెచ్ఈఎల్ ప్రాంతాలలో ఉచిత ట్యూషన్ సెంటర్‌లను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి అనంతరం పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌కు ఈసెంటర్‌లోనే కోచింగ్ ఇవ్వబడుతుందని తెలిపారు. పైచదువులు చదివే విద్యార్థులకు తమ సంస్థ చేదోడువాదోడుగా నిలిచి సహాయ సహకారాలు అందించనుందని వివరించారు. తమ ట్రస్టులో ట్యూషన్ తీసుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారని, అదే విధంగా ఉద్యోగాలు చేసి ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. 15 సంవత్సరాలుగా పేద పిల్లలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తున్నదని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో అనుకున్న దాన్ని సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు విఠలయ్య, రవిందర్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు మోముల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

'శ్రీ సత్యసాయి చూపిన మార్గంలో నడుచుకోవాలి'

చేవెళ్ల రూరల్ : భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని గుండాల గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీ పోలీస్ వెంకట్‌రెడ్డి, జిల్లా సేవా సమితి ఇన్‌చార్జి డి. ప్రభాకర్, సేవాదళ్ కన్వీనర్ రామగౌడ్, సమితి కన్వీనర్ సత్యం ప్రసంగిస్తు సత్యసాయి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. తమ వంతు సేవచేయాలని పేర్కొన్నారు. గ్రామంలోని పురవీధుల్లో స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పకుమారి గణేశ్, పీఏసీఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి, సభ్యులు మధుసూదన్, నానక్‌సింగ్, బుచ్చిరాములు, విఠలయ్య, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, పర్మారెడ్డి, కొలన్ దివాకర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాములుగౌడ్, విజయ్, విఠల్‌రెడ్డి ఉన్నారు.



గుండాలలో సత్యసాయి పల్లకి ఊరేగింపు

ఆర్థిక సహాయం అందజేత

ఆమనగల్లు: పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కళాకారుడు, ప్రైవేట్ ఉపాధ్యాయుడు తల్లోజు శ్రీనివాస్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన నాగిళ్ల అలివేలు శ్రీనివాస్ భార్యకు రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయకుడు పాపిశెట్టి రాము, నాగిళ్ల యాదయ్య ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న అలివేలు

బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

- ఏళ్ల కాలంగా విన్నవిస్తున్నా
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని తలకొండపల్లిలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఏర్పాటు గురించి ఏళ్ల కాలంగా స్థానికులు ప్రజాప్రతినిధులు, ఆర్టీసి అధికారులను కోరుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. దీంతో ఆమనగల్లు-షాద్‌నగర్ ప్రధాన రహదారిపై బస్సులను నిలుపుతున్నారు. దీంతో రాకపోకలకు తరుచూ ఆటంకం కలుగుతుంది. ప్రయాణికులు చెట్ల కింద, దుకాణాల ఎదుట నిల్చుంటున్నారు. వర్షం, ఎండ ఉన్నప్పుడు ప్రయాణికుల బాధలు చెప్పనలవి కావు. తలకొండపల్లి మీదుగా ఆమనగల్లు, షాద్‌నగర్, కడ్తాల, మహబూబ్‌నగర్, హైద్రాబాద్, కల్వకుర్తి, మిడ్జీల్, జడ్చర్ల తదితర ప్రాంతాలకు నిత్యం వందల మంది ప్రయాణికులు, అనేక బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. బస్సులు ఆగడానికి కూడా ప్రధాన రహదారిపై అనువుగా స్థలం లేదు. అనువుగా ఉన్న ప్రాంతంలో స్థలం కేటాయించి బస్టాండ్‌ను నిర్మించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.


బస్సు కోసం చెట్టుకింద నిలుచున్న ప్రయాణికులు

బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో ప్రయాణికులకనుగుణంగా ఆర్టీసి బస్టాండ్ ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి. బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై బస్సులు నిలుపుతుండడంతో రాకపోకలకు కూడా తరుచూ ఆటంకం కలుగుతుంది. స్థలం కేటాయించి బస్టాండ్ నిర్మించేలా చూడాలి.

-అజీమ్, తలకొండపల్లి

'భక్తి మార్గంతోనే సమాజ శాంతి'


ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి తదితరులు

కడ్తాల్: సన్మార్గంతోనే దైవానుగ్రహం లభిస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సమాజ శాంతి కోసం ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని ఆయన కోరారు. కడ్తాల మండలం రావిచేడ్ గ్రామంలో నిర్మించిన మద్దెలమ్మ ఆలయంలో ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవంలో నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్థానిక పద్మశాలీలు ఆలయాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మీకస్ననాయక్, నాయకులు కృష్ణయ్య, రాఘవులు ,రాములు, బాలకృష్ణ, సంతోష, లింగం, పవన్‌కుమార్, ఆంజనేయులు, హరిచంద్, జంగయ్య, వెంకట్రామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ధర్నా

- శ్రీశైలం-హైద్రాబాద్ రహదారిపై రాస్తారోకో
- వీరబ్రహ్మేంద్రస్వామి, ఈశ్వరీ దేవీల చిత్ర పటాలకు క్షీరాభిషేకం


ర్యాలీ నిర్వహిస్తున్న సంఘాల నాయకులు


ప్రముఖ ఛానల్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ..

ఆమనగల్లు: విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దేవుడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, మాతాశ్రీ ఈశ్వరీ దేవీలను కించపరుస్తూ ఓ ప్రముఖ ఛానల్‌లో చేసిన ప్రసారాన్ని నిరసిస్తూ ఆదివారం ఆమనగల్లు పట్టణంలో మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. శ్రీశైలం-హైద్రాబాద్ జాతీ య రహదారిపై మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల అధ్యక్షుడు తల్లోజు విజయకృష్ణ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఆ ఛానల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాజీవ్ చౌక్ వద్ద ఆ ఛానల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, మాతా ఈశ్వరీ దేవిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఛానల్ యాజమాన్యం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని జిల్లా కన్వీనర్ తల్లోజు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, కిరణ్, జగదీశ్, యాదగిరాచారి, శ్రీనివాసాచారి, మురళీధరాచారి, అశోక్ , రవి, శ్రీను, విష్ణు, రాఘవాచారి, బ్రహ్మం, పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ ఛానల్‌ను దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాచారి, పరిపూర్ణాచారి, రూపాచారి, మల్లాచారి, మమబ్రహ్మాచారి, చంద్రయ్య చారి, శివశంకర్, బ్రహ్మానంద, ప్రభుచారి, పరమేశ్వరాచారి తదితరులు ఉన్నారు.

నియోజక అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే


బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

కడ్తాల్: మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరు మోటర్‌ను ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా చల్లంపల్లి మాజీ ఎంపీటీసీ స్వర్గీయ దాస్య నాయక్ విగ్రహానికి టాక్‌రాజ్‌గూడలో ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్ అంతమ్మ, మాజీ ఎంపీటీసీ సాయిలు, మాదారం సర్పంచ్ నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, కడ్తాల ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్, కాంగ్రెస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు సిలారి, నాయకులు ఎగ్బాల్, బాల్‌రాజ, కృష్ణనాయక్, లాయక్‌అలీ, భాస్కర్ పాల్గొన్నారు.

పట్టణంలోని భవాని గార్డెన్‌లో ఆదివారం ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1975-76 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఒకరికొకరు యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. వారి ఉన్నతికి కారణమైన ఆనాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కమిటీ నాయకులు కండె పాండు రంగయ్య, కె.సాయిరెడ్డి, వి. బాలకృష్ణ, జి.సరస్వతి, వకుల, వనజ, వసంత, బికుమాండ్ల శ్యామ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎమ్.వినుత, విశ్రాంత, ఉపాధ్యాయులు, వెంకట్‌రెడ్డి, జంగయ్య, సూర్యప్రకాశ్, బాలస్వామి, వీరయ్య పాల్గొన్నారు

-ఆమనగల్లు



వైభవంగా గణపయ్య నవరాత్రోత్సవాలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. బొజ్జగణపయ్యలను వీక్షించేందుకు భక్తులు మండపాలకు తరలివస్తున్నారు. వినాయకుడి పాటలతో, మైకుల మోతలతో ఊరు వాడా మారుమ్రోగుతున్నాయి. ఆమనగల్లు పట్టణంలోని టీచర్స్ కాలనీలో కడెం వీరస్వామి, వెంకటేశ్వర కాలనీలో బావండ్ల శివశంకర్ జ్ఞాపకార్థం సునిత, తరుణ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీలోని విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద గణపతి హోమం నిర్వహించారు. జడీటీసీ హరిప్రసాద్ పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిదంగా విఠాయిపల్లి గ్రామంలో మట్టి వినాయకున్ని ప్రతిష్టించి సర్పంచ్ సాలయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలో టిఆర్ఎస్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.


ఆమనగల్లు వెంకటేశ్వర కాలనీ మండపం వద్ద హోమంలో జడ్పీటీసీ హరిప్రసాద్

కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

కడ్తాల్: మండల పరిధిలోని వాస్‌దేవ్‌పూర్, నాగిరెడ్డిగూడ గ్రామాలలో ఆదివారం యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీలను మండల కమిటీ అధ్యక్షుడు హీరా నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. వాస్‌దేవ్‌పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వినోద్, ఉపాధ్యక్షుడిగా మంజునాథ్, కార్యదర్శులుగా దేవేందర్, శ్రీను, నాగిరెడ్డి గూడ అధ్యక్షుడిగా జగన్, ఉపాధ్యక్షుడిగా రాజు, కార్యదర్శులుగా రాజేశ్, రాగ్య, రవీందర్, తార్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణం రాజు, యాదగిరి, దేవ్‌సింగ్, సోమ్ల పాల్గొన్నారు.

కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో సబ్ రిజిస్ట్రార్, సబ్‌ట్రెజరీ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ జిల్లా నాయకులు అప్పం శ్రీను, ఎంగళి రఘు, రాజవరప్రసాద్, ప్రముఖ ఆర్టిస్ట్ రాఘవలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం హైద్రాబాద్‌లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఇదే విషయమై ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి మహేందర్‌రెడ్డి ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి మహమూద్ అలీ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆయన సీఎస్‌కి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయినప్పటికీ కార్యాలయాల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుందని నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.


నిరంజన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్ననాయకులు

రేపటినుంచి జోనల్‌స్థాయి ఆటల పోటీలు

యాచారం : జోనల్‌స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు ఈనెల 29న ఇబ్రహీంపట్నంలోని గురుకుల పాఠశాలలో జరుగుతాయని జోనల్ క్రీడల కార్యదర్శి ఎన్.వెంకటరావు, యాచారం మండల చింతపట్ల పాఠశాల పీఈటీ సాబేర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29, 30, 31 తేదీల్లో ఇబ్రహీంపట్నంలోని గురుకుల పాఠశాలలో జరిగే పోటీల్లో ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు పాల్గొనాలని ఆయన కోరారు. కబ్బడ్డీ, వాలీబాల్, ఖోఖో టోర్నమెంట్‌లు నిర్వహించడంతోపాటు ఈ ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరచినవారిని జిల్లా స్థాయి ఆటలకు ఎంపిక చేస్తారని ఆయన చెప్పారు.

వెట్టిచాకిరీలో పారిశుధ్య కార్మికులు

- మారని బతుకులు..
- కలగా మారిన కనీస వేతనాలు

మంచాల : పాలకులు ఎందరు మారినా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదు. కనీస వేతనాలు లేక కార్మికులు అనాదిగా వెట్టిచాకిరీలోనే మగ్గుతున్నారు. పారిశుధ్య కార్మికుల దీనస్థితిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

పారిశుధ్య కార్మికులను పార్ట్‌టైం కూలీలుగా పేర్కొంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం వారిచే వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. కానీ పనికిదగ్గ వేతనం మాత్రం పారిశుధ్య కార్మికులకు లభించడం లేదు. నెలంతా పనిచేస్తే వారికి అందేది వందల్లోనే. మంచాల మండల పరిధిలో మొత్తం 17 గ్రామపంచాయతీలకు సుమారు 120మంది దాకా పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. రోడ్లు ఊడ్చడం మొదులుకుని మురుగుకాల్వల్లో పారిశుధ్య పనులు తదితర పనులు చేస్తుంటారు. మేజర్ గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు ఒక్కొక్కరికి సుమారు వేయిదాకా ఇస్తుండగా చిన్నగ్రామాల్లో రూ.400తోనే సరిపెడుతున్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై పంచాయతీ కార్మికులు ఆందోళనబాట పట్టినా ఫలితం లేకుండాపోయింది.


జాపాలలో మురుగుకాల్వల్లో ఇరుక్కుపోయిన చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

గ్రామపంచాయతీల అదాయం మేరకు వేతనాలు పెంచుకోవచ్చంటూ ప్రభుత్వం వెసులుబాటు కల్పించినా క్షేత్రస్థాయిలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. ఇటీవలి కాలంలో గ్రామపంచాయతీల ఆదాయం బాగానే పెరిగింది. భూముల రిజిస్ట్రేషన్‌తోపాటు ట్యాక్స్‌ల పేరుతో ప్రతి గ్రామంలో లక్షల్లో వసూలు చేస్తున్నారు. కానీ పారిశుధ్య కార్మికుల వేతనాల్లో మాత్రం ఎలాంటి పెరుగుదల లేదు. అంతేకాకుండా వచ్చే జీతం కూడా నెలనెలా ఇవ్వడం లేదని ఒక్కోసారి నాలుగైదు నెలలకు ఓ మారు జీతాలు ఇస్తున్నారంటూ పంచాయతీ కార్మికులు వాపోతున్నారు.

అందని సబ్బులు..
అనారోగ్యం బారిన కార్మికులు

పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత కోసం ప్రతినెలా సబ్బులు, ఫినాయిల్, డ్రస్సులు పంపిణీ చేయాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో అమలు జరగడంలేదు. దీంతో పారిశుధ్య కార్మికులు అనారోగ్యాలకు గురౌతున్నారు. రోడ్లు ఊడ్చేటపుడు వచ్చే దుమ్మూ దూళీ, మురుగుకాల్వల్లో చెత్తతొలగించే క్రమంలో వచ్చే దుర్వాసన, పిచ్చిమొక్కల తొలగింపు సమయంలో చేతులకు పసర అంటుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


పిచ్చిమొక్కలు తొలగిస్తున్న కార్మికులు

భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


అఖిలపక్ష నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

యాచారం : ఫార్మాకంపెనీలో భూములు కోల్పోతున్న ప్రతి రైతును ఆదుకుంటామని, తమకు అన్యాయం జరిగిందని ఏ ఒక్క రైతు ఆందోళన చెందకుండ తగు చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం యాచారం మండల పరిధి మేడిపల్లి, నక్కర్త, నానక్‌నగర్, కుర్మిద్ద, తాడిపర్తి గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పక్షాలతో అఖిలపక్ష సమావేశం ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మేడిపల్లి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పాశ్శ బాష మాట్లాడుతూ తమకు నాలుగు ఎకరాల భూములుంటే కేవలం ఎకరం భూమి ఉందని రికార్డులో రాసి పరిహారమందించారని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గతంలో అస్సైన్డ్ పట్టాలున్నవారికి పరిహారం అందలేదని ఆవేదన చెందారు. పేదలకు అన్యాయం జరిగితే ఎలా అని యాచారం మండల సీపీఎం కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, మేడిపల్లి మాజీ సర్పంచులు కె.రంగారెడ్డి, బోడ కృష్ణలు ప్రశ్నించారు. పట్టాదారులపై ఆధారపడిన కూలీలను కూడా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చాలామంది తమకు న్యాయంగా అందాల్సిన డబ్బు అందలేదని ఆందోళన చెందుతున్నారని కాంగ్రెస్ నాయకుడు ముత్యాల వెంకటరెడ్డి, మేడిపల్లి సర్పంచ్ పి.బాష, టీడీపీకి చెందిన గణేష్, శ్రీధర్‌రెడ్డిలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో సీపిఐ నుంచి శివ్వయ్య, టీఆర్ఎస్ నుంచి జడ్పీటీసీ కె.రమేష్‌గౌడ్, తాడిపర్తి సర్పంచ్ బొక్క నారాయణరెడ్డి, నానక్‌నగర్ సర్పంచ్ కందుకూరి రామచంద్రయ్య, మేడిపల్లి ఎంపీటీసీ మేతె శ్రీశైలం, నాయకులు పరీక్షన్ రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

నేడు మేడిపల్లిలో చెక్కుల పంపిణీ

ఫార్మాకంపెనీలో భూములు కోల్పోతున్న రైతులకు ఈనెల 28న సోమవారం 209మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ ఉంటుందని యాచారం జడ్పీటీసీ సభ్యుడు కె.రమేష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులందిస్తారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.మధుకర్‌రెడ్డి, యాచారం తహసీల్దార్ సి.పద్మనాభరావులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

'టీఆర్ఎస్ బలోపేతానికి కృషి'

యాచారం : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకందించి తద్వారా పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని యాచారం మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు అచ్చన మల్లిఖార్జున్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలారి మల్లేష్‌లు అన్నారు. శనివారం రాత్రి మండల పరిధి మొండిగౌరెల్లి గ్రామ టీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఇంటింటికి తాగు నీరందించి మహిళల కష్టాలు తీరుస్తామని చెప్పారు. గొల్లకుర్మలందరికి గొర్రెలను ఇస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న మల్లికార్జున్

వచ్చే ఎన్నికల నాటికి మండలంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని కార్యకర్తలను కోరారు.

మొండిగౌరెల్లి టీఆర్ఎస్ నూతన కమిటీ

గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడిగా కట్టెల యాదయ్య, ఉపాధ్యక్షులుగా కె.శంకర్, వి.గణేష్, ప్రధాన కార్యదర్శిగా పెరుగు మల్లేష్, కార్యదర్శులుగా కొప్పు జగన్, మండల భానుచందర్, కోశాధికారిగా కట్టెల రాజు, సలహాదారులుగా ఎట్టి జంగయ్య, కందుకూరి యాదయ్య, యూత్ అధ్యక్షుడిగా మస్కూరి శశిధర్, ప్రధాన కార్యదర్శిగా గోరేటి జగదీశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా హర్షవర్ధన్, బీసీ సెల్ అధ్యక్షులుగా బాలకృష్ణ, గోరేటి శివకుమార్‌లను నియమించినట్లు ఆయన చెప్పారు.


బీజేపీలో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు

వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు

బీజేపీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సింహారెడ్డి, బాష

యాచారం : వచ్చే ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్‌కు ఓటమి తప్పదని, మోసపూరిత ప్రకటనలతో జనాలను మోసం చేసే టీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొప్పు బాషలు చెప్పారు. ఆదివారం యాచారం మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 50మంది కార్యకర్తలు వారి సమక్షంలో బీజేపీలో చేరారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. ఏడాదిన్నరలోగా ఇంటింటికి మిషన్ భగీరథ కింద నల్లా కనెక్షన్ ఇవ్వడం కల అన్నారు. మిషన్ కాకతీయలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి దోషులను ఎందుకు దండించడం లేదని వారు ప్రశ్నించారు. ఏ ఒక్క పొలంలోకి తట్టమట్టి పోయకుండానే దళారీలు ఇటుకల తయారీకి వాడుకున్నట్లు పార్టీ నాయకులకు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. కాగా బీజేపీలో చేరిన వారిలో వెంకటేష్‌గౌడ్, ప్రసాద్, కృష్ణ, సురేష్, సాయిమణి, వెంకటేష్, ప్రవీణ్, వినోద్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు కడారి జంగయ్యయాదవ్, యాచారం మండల అధ్యక్షుడు బి.శ్రీధర్‌రెడ్డి, నాయకుడు డేరంగుల రాజు, శ్రీనివాస్, మల్లేష్‌యాదవ్, వెంకటేష్, మహేష్, పెద్దయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా గణేష్ నవరాత్రోత్సవాలు


పూజల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం : నవరాత్రోత్సవాల్లో గణనాథులు ఘనంగా పూజలందుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం నగర పంచాయతీ దగ్గర లిబర్టీ యూత్ ఏర్పాటు చేసిన గణేష్ మంటపంవద్ద ఆదివారం కోట్ల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, టీఆర్ఎస్ యువజన జిల్లా నాయకుడు జెర్కోని రాజు తదితరులు ఈ పూజల్లో పాల్గొన్నారు. శ్రీపురం కాలనీ వినాయకుడి వద్ద సాయంత్రం నిర్వాహకులు నిత్యాన్నదానం చేస్తున్నారు.


నల్లవెల్లితండాలో వృథాగా 'ట్రేవిస్'

యాచారం : యాచారం మండలం నల్లవెల్లి తండాలో ఓహెచ్ఎస్ఆర్ వాటర్‌ట్యాంకు వద్ద చెత్తచెదారం, ముళ్లకంప మధ్య ట్రేవిస్ వృథాగా పడి ఉంది. ఇది గత నాలుగేళ్లుగా వృథాగా ఉంది. ఏనాడు పశువుల డాక్టర్ వచ్చింది లేదు, చికిత్స చేసింది లేదని గిరిజన రైతులు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆందోళన చెందారు. ట్రేవిస్ తెచ్చినప్పటి నుంచి ఏనాడు కూడా పశువుల డాక్టర్ వచ్చి పశువులకు చికిత్స చేసిన పాపాన పోలేదని గిరిజన రైతులు తెలిపారు. పశువులకు ఏ వ్యాధి సోకినా మాల్‌కు తీసుకెళ్లకతప్పదని రైతులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా పశుసంవర్ధకశాఖ అధికారులు స్పందించి నెలలో రెండుమార్లయినా తండాకువచ్చి పశువులకు, గొర్లకు చికిత్స చేయాలని కోరుతున్నారు.

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా దేపల్లి అశోక్‌గౌడ్

షాద్‌నగర్‌టౌన్: షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్ చార్జిగా నందిగామ మండల కేంద్రానికి చెందిన దేపల్లి అశో క్‌గౌడ్ నియమితులైనారు. అశోక్‌గౌడ్ ప్రస్తుతం బీజేపీ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, అశోక్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశా రు. అశోక్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ని యామకానికి కృషి చేసిన రాష్ట్ర నాయకులు ఆచారి, శ్రీవర్ధ న్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

కొలువుదీరిన గణనాథులు





కొత్తూరులో పూజలు నిర్వహిస్తున్న ఆదిత్య యూత్ అసోసియేషన్ నిర్వాహకులు



షాద్‌నగర్ పద్మావతికాలనీలో శివభారత్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు

షాద్‌నగర్ గాంధీనగర్‌కాలనీలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన లంబోదరుడు

అభివృద్ధి పథంలో 'తెలంగాణ'

● ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కొందుర్గు: తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి పథంలో పయణిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరి ధిలోని ఆగిర్యాలలో 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారం భించారు. అనంతరం గ్రామసర్పంచ్ సుజాత అధ్యక్ష తన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు కృషిచేస్తూ అనేక పథకాలను అమలుచే స్తున్నారని అన్నారు. నిరుపేద మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్ష న్‌లను అందజేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నా మని, అలాగే ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం చేయిం చుకున్న వారికి కేసీఆర్ కిట్ పేరుతో 12వేల రూపా యలు ఇస్తున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్ ద్వారా నిరుపేద యువతుల వివాహాలకు 75వేల రూపాయల చొప్పున అందజేస్తున్నట్లు వివ రించారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వివరిం చారు. అన్ని కులాలకు ముఖ్యమంత్రి సమ ప్రాధా న్యత ఇస్తున్నారని వివరించారు. ఆగిర్యాలలో గతంలో 183 వివిధ రకాల పెన్షన్లు వచ్చేవని, ప్రస్తుతం 225 పెన్షన్లు ఇస్తున్నామని, అలాగే 479 రేషన్‌కార్డులు ఉంటే ప్రస్తుతం 568 రేషన్‌కార్డులు ఉన్నాయని తెలి పారు. గ్రామానికి సంబంధించిన సమస్యలను గ్రామ స్థులు ఎమ్మెల్యే దృష్టికి తేగా సీసీ రోడ్లను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల గాయత్రి, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మపెంటయ్య, ఎంపీటీసీ సభ్యులు సరిత, శివలీల, రామకృష్ణ, గోపాల్, పీఏసీ ఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్‌పటేల్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు కృష్ణారెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, అందెబా బయ్య, వెంకట్‌రాంరెడ్డి, బంగారు రాములు, గోవర్ధన్ గౌడ్, మంగులాల్‌నాయక్, నరేందర్ పాల్గొన్నారు.

'ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి'



రక్తనమూనాలను స్వీకరిస్తున్న వైద్య సిబ్బంది

కేశంపేట: ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వర్కాల లక్ష్మీనారాయ ణగౌడ్ సూచించారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో ఆదివారం కిషన్‌ప్రభు యువజన సంఘం అధ్యక్షుడు అంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ నీలకంఠి నరేష్, వైద్యబృందం జమీల్, సంతోష్‌రెడ్డి, చక్రపాణి, సలీం, స్టాఫ్‌నర్సు రాధిక పాల్గొన్నారు.

బోరుమోటార్లు ప్రారంభం

నందిగామ: మండల పరిధిలోని ఈదులపల్లి గ్రా మంలో జడ్పీటీసీ, ఎంపీపీ సహకారంతో ఇటీవల వేసిన మూడు బోరుబావుల్లో ఆదివారం బోరుమోటర్లను బిగిం చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నవీ న్‌రెడ్డి, ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఎం పీటీసీ శేఖర్‌గౌడ్ లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

'సామాజిక సేవల్లో ఆర్యవైశ్యులదే ముందంజ'



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

షాద్‌నగర్‌టౌన్: నేటి సమాజంలో సామాజిక సేవల్లో ఆర్యవైశ్యులే ముందంజ వేస్తున్నారని, వారిని ప్రతి ఒక్కరూ ఆద ర్శంగా తీసుకోవాలని తెలంగాణా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. షాద్‌నగర్ పట్ట ణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో మహాసభ ఈసీ సభ్యుడు బెజుగం రమేష్ నేతృత్వంలో ఆదివారం ఆర్యవైశ్య వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ఇందు లో భాగంగా రంగా రెడ్డి, హైద్రాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది ఆర్యవైశ్య యువతీ యువకులు తరలివచ్చారు. వీరిని వేదిక ద్వారా పరి చయం చేసి వారి వివరాలను తెలియజేశారు. పరి చయం చేయడం మా వంతు... పరిశీలించుకోవడం మీ వంతు నినాదాంతో ముందుకు సాగారు. ఆర్య వైశ్య సంఘం షాద్‌నగర్ అధ్యక్షుడు పెద్ది రామ్మో హన్ మాట్లాడుతూ 11 మంది పేద జంటలకు ఉచి తంగా సామూహిక వివాహాలు జరపాలనుకుంటు న్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర కోశాధికారి బండారి రమేష్, మహాసభ రాష్ట్ర నాయ కులు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, మురళి, గణేష్ గుప్త, శ్రీనివాస్‌గుప్త, జిల్లా, స్థానిక నాయకులు రంగ య్యగుప్త, శంకర్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

షాద్‌నగర్‌అర్బన్: షాద్‌నగర్ పట్టణానికి చెందిన పలబట్ల హేమలతశివకుమార్ దంపతులు పేదవిద్యార్థుల చదువులకై ఆర్థిక సహాయం చేశారు. శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున 12మంది విద్యార్థు లకు ఆదివారం నగదును అందించారు. షాద్‌నగర్ ప్రాంతంలో పలబట్ల పాండురంగంవెంకటమణి చేసిన దానాలను గుర్తించిన తెలంగాణా ప్రభుత్వం ప్రశంసా పత్రం, రూ. 10వేల నగదును అందించిం దని సాయివంశి గుర్తుచేశారు. హేమలత, వనితా క్లబ్ అధ్యక్షురాలు ఉప్పల రజిత, బండారి శంకర్, మంజుల, నాగిళ్ల ప్రమీల, శ్యామల పాల్గొన్నారు.

'సిద్దేశ్వర్‌పై దాడి ఘటనలో నిజాలు తేల్చాలి'

కొత్తూర్: నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామానికి చెందిన సిద్ధేశ్వర్‌పై దాడి చేసింది ఎవరు...? నిజాలు తేల్చాలని అదే గ్రామానికి చెందిన యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. నిజా నిజాలు తేల్చాలని, లేకపోతే నందిగామ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగుతామన్నారు.

అనాథశ్రమానికి సరుకుల అందజేత

కొత్తూర్: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో నిర్వహిస్తున్న హతిరామ్ అనాథశ్రమానికి ఓ వ్యాపారి ఆదివారం నిత్యావసర సరుకు లు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. మమత ట్రేడర్స్ యాజ మాని రవీందర్‌గౌడ్ బియ్యం, పప్పు, ఉప్పులను అందించారు. కార్యక్ర మంలో ఆశ్రమ నిర్వాహకులు మల్లేష్, రాజారాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

కొందుర్గు: కొందుర్గు మండలంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిధిలోని ఆగిర్యాలలో 33/11సబ్‌స్టేషన్ ప్రారంభించారు. అనంతరం విశ్వనాథ్‌పూ ర్, చెర్కుపల్లి, గంగన్నగూడెం, చెక్కలోని గూడెం, పర్వతాపూర్, పులుసు మామిడి, రాంచంద్రాపూర్, మహదేవ్‌పూర్ గ్రామాల్లో మిషన్‌భగీరథ పథకంలో భాగంగా నిర్మాణం చేయనున్న ఓహెచ్‌ఆర్ ట్యాంకులకు భూమి పూజ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో షాద్‌నగర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మపెంటయ్య, సర్పం చ్‌లు సుజాత, అండాలు, భారతమ్మ, మంజుల పాల్గొన్నారు.

పలు చోట్ల అన్నదానాలు

షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని తిరుమల కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. లయన్స్‌క్లబ్ అధ్య క్షుడు ఎం. మురళీ, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, పావని సహకారంతో అన్నదానాన్ని నిర్వహించారు.

నందిగామలో..

నందిగామ: మండల కేంద్రంలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని చేప ట్టారు. వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముకృష్ణ, ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, టీడీపీ మం డల అధ్యక్షుడు జిల్లెల్ల బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

'భక్తిభావం అలవర్చుకోవాలి'

కేశంపేట: సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవా లని సత్యసాయి సేవాసమితి వైద్యులు సూచించారు. మండల పరిధి లోని సంగెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మురళీధ ర్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్యసాయి సేవాసమితి వారు గ్రామంలో వైద్యశి బిరం నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు వేణుగోపాలచారి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

నేడు నాగం జనార్దన్‌రెడ్డి రాక

చౌదరిగూడ: మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మించే స్థలాన్ని పరిశీలించడానికి సోమవారం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి రానున్నట్లు మండల శాఖ అధ్యక్షుడు కోనేరి శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

వడ్డెర ఆత్మగౌరవ జెండావిష్కరణ

షాద్‌నగర్‌అర్బన్: షాద్‌నగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ప్రభుత్వాసుపత్రి ముందర ఆత్మగౌరవ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో దండుగుల చంద్రయ్య, మల్లేష్, శ్రీను, హన్మంతు, కృష్ణయ్య, యాదయ్య, సంపంగి శ్రీను, మల్కయ్య పాల్గొన్నారు.

'ధర్నాకు తరలిరండి'

కొందుర్గు: షాద్‌నగర్ పట్టణంలో నీళ్ల కోసం..నిర్వాసితుల కోసం సోమవారం నిర్వహించే ధర్నాకు అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని అఖిల పక్షం నాయకులు బి. రాములు, లక్ష్మయ్యగౌడ్, బి. జంగయ్య, ఎల్. రామకృష్ణారెడ్డిలు కోరారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

షాద్‌నగర్‌రూరల్: పేద విద్యార్థులకు మున్నూరుకాపు సంఘం షాద్‌నగర్‌శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మున్నూరుకాపు సంఘంకాచిగూడ సహకారంతో 200 మంది విద్యార్థులకు పట్టణంలోని సాయిరాజ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరి గిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం. సాయికృష్ణ, నాయకులు జి. నారాయణ, జైపాల్‌రెడ్డి, విద్యాసాగర్, మేడిగ పెంటయ్య, మురళీ, దర్శన్, చంద్రశేఖర్, ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు మరో ఉద్యమం

● 31న జిల్లాలో భారీగా బైక్‌ర్యాలీలు
● సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం
● కలెక్టరేట్ ముట్టడి, నల్లబ్యాడ్జీలతో నిరసన

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధమయ్యాయి. కంట్రిబ్యూటరీ(సీపీఎస్) పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ (ఓపీఎస్) పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ... ఈనెల 31న జిల్లాలో భారీగా బైక్ ర్యాలీతో ప్రభుత్వానికి నిరసన తెలియజేయనున్నారు. అదే విధంగా సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ వద్ద సామూహిక ధర్నాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈనెల 8, 9తేదీల్లో జిల్లాలోని మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు విజయవంతంగా నిర్వహించారు. వచ్చేనెల ఒకటో తేదీన నిర్వహిస్తూ ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా సెలవు పెట్టుకుని పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దీనికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు సమావేశాలను నిర్వహించి ఉపాధ్యాయులను సమాయత్తం చేశారు. సీపీఎస్ రద్దుకై చేస్తున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నేతలు పిలుపునిచ్చారు.

మూడు దశాబ్దాలపాటు రెక్కలు ముక్కలు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ చేస్తే... గ్రాట్యుటీ, పీఎఫ్ వచ్చేది. అలాగే ఇతర ప్రయోజనాలు దక్కేవి. దాంతో ఉద్యోగ, ఉపాధ్యాయ శేష జీవితం చీకూ చింత లేకుండా గడిచిపోయేది. పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఆందోళన చెందాల్సిన పడాల్సినపని ఉండేది కాదు. దురదృష్టవశాత్తు ఉద్యోగి ఒక వేళ మధ్యలోనే చనిపోయినా డెత్ గ్రాట్యుటీ/రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూపంలో డబ్బులు అందేవి. దాంతో ఆ కుటుంబాలకు గతంలో ఓ భరోసా ఉండేది.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆ భద్రత కరువైంది. అందుకేవారు కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రాట్యుటీని మళ్లీ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పింఛను విధానం) ప్రకారం సర్వీసు మొత్తం ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న దానికి, ప్రభుత్వ వాటాను జతకలిపి, ఆ మొత్తం నుంచి కేవలం 60శాతం మాత్రమే ఉద్యోగులకు తిరిగి ఇస్తారు. అందులోనూ మళ్లీ 30శాతం మేరకు పన్ను కింద మినహాయించుకుంటారు. మిగిలిన 40శాతాన్ని షేర్ మార్కెట్‌లో ప్రభుత్వమే పెట్టుబడులుగా పెడుతుంది. సదరు ఉద్యోగికి 70 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాతే చెల్లిస్తారు. ఆలోగా మరణిస్తే... ఉద్యోగి కుటుంబానికి అందుతుంది. సీపీఎస్ పథకం ప్రకారం.. రిటైర్ అయ్యే/మృతిచెందిన నాటికి జమ కూడిన మొత్తంలో 40శాతం ఆయా కుటుంబాలకు అందాల్సి ఉంటుంది. కానీ పథకం ప్రారంభమై 13 ఏళ్ల గడిచినా, మార్గదర్శకాలు ఇప్పటివరకూ రూపుదిద్దుకోలేదు.



సీపీఎస్ రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు(ఫైల్)

తెలంగాణలో 1.20 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్‌లో ఉన్నారు. గత పదేళ్లలో వీరిలో వెయ్యి మంది పదవీ విరమణ (పర్మినెంట్ అయిన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు) చేశారు. మరో 200 మంది మృతి చెందారు. వీరిలో ఏ ఒక్కరి కుటుంబానికి ఇంతవరకూ కనీసం ఒక్క రూపాయి కూడా అందలేదు. వీరికి పింఛను రావడం లేదు. గ్రాట్యుటీ లేదు. కాగా కొత్తగా వచ్చిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్నే పునరుద్ధరించాలనే డిమాండ్‌తో గత కొన్నేళ్లుగా ఉద్యోగులు ఉద్యమిస్తు వచ్చారు. అయితే సీపీఎస్ అమల్లో ఉన్నా.. రిటైర్మెంట్, డెత్ గ్రాట్యుటీలను కూడా మంజూరుచేయాలని హర్యానా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ప్రయోజనాన్ని కల్పించింది. దీంతో సీపీఎస్‌ను రద్దు చేయాలన్న ఆందోళనను కొనసాగిస్తూనే, అప్పటివరకూ ఢిల్లీ, హర్యానా తరహాలో తమకు కూడా రిటైర్మెంట్/డెత్ గ్రాట్యుటీని చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనికోసం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం గత ఏడాది ఆగస్టు 26న వినతి పత్రం అందజేసింది. దాంతో ఎట్టకేలకు ఫైలు కదిలినా.. ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. సీపీఎస్ నుంచి ఆర్థిక శాఖకు, అక్కడ నుంచి ట్రెజరీ శాఖకు, మళ్లీ అక్కడ నుంచి వెనక్కు వెళ్లడమే తప్ప ఫలితం లేదు. ఉద్యోగ నేతలు ఎప్పుడు అడిగినా ఫైలు సర్క్యులేషన్‌లో ఉంది కదా అన్న సమాధానమే వస్తోంది. తప్ప ఫలితం కనిపించడం లేదని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

సీపీఎస్ విధానంలోని లోపాలు

ఇప్పుడున్న పీఆర్సీ ప్రకారం గ్రాట్యుటీ రూ.12 లక్షలు వచ్చే అవకాశాలు లేవు. అలాగే. భవిష్యత్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్ అయ్యే సమయానికి ఆ గ్రాట్యుటీ రూ.30 లక్షలు ఉన్న ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా మనం 30నుంచి 35సంవత్సరాలు సర్వీస్ చేసి రిటైర్మెంట్ అయ్యాక అందగా, ఆసరాగా ఉండాల్సిన పెన్షన్ కనీసం ఎంత వస్తుందో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి. అదే ఒక పాత పెన్షన్ ఉద్యోగి రిటైర్ అయితే చివరి మూల వేతనంలో 50శాతం (రిటైర్మెంట్ అయ్యేనాటికి వారి మూల వేతనం రూ.50 వేలు ఉంటే రూ.25 వేలు) పెన్షన్‌గా పొందుతాడు. ఉదాహరణకు ఇపుడు 2008 డీఎస్సీ వారి మూల వేతనం రూ.26,600 అనుకుంటే రిటైర్మెంట్ నాటికి వారి మూల వేతనం రూ.80 వేలు అనుకుంటే రూ.40వేలు పెన్షన్ రావాలి. కానీ మన కాంట్రిబ్యూషన్‌ను తీసుకెళ్లి షేర్ మార్కెట్లో పెట్టడం వల్ల కనీసం పెన్షన్ ఎంత వస్తుందో చెప్పలేని స్థితి. ఒక ప్రజాప్రతినిధిగా గెలిచిన వ్యక్తి పెన్షన్‌కు అర్హులు కానీ మనకు అర్హత లేదు. ఫ్యామిలీ పెన్షన్‌కి కూడా అవకాశం లేదు. ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే అతని సీపీఎస్ అకౌంట్లో జమ అయిన అమౌంట్ తిరిగి వచ్చే అవకాశం లేదు. రిటైర్మెంట్ కాగానే మనకు పెన్షన్ రాదు. 58 సంవత్సరాల వయస్సు నుంచి పెన్షన్ మొదలవుతుంది. అది కూడా 70 సంవత్సరాల వయస్సు వచ్చేవరకే, ఆ వయస్సు తర్వాత మన అకౌంట్లో ఎంత ఉంటే అంత అమౌంట్‌ని మనం బతికి ఉన్నట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే ఇచ్చి రద్దు చేస్తారు. అంటే మొత్తంగా పెన్షన్ పొందేది 10 సంవత్సరాలే..

సీపీఎస్ ఉద్యోగి తెలుసుకోవాల్సిన జీవోలు..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ 1-1-2004 నుంచి కాగా, దానికి అనుగుణంగా 1-9-2004 నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం జీవో 3 విడుదల చేయటం ద్వారా ఉద్యోగులకు సీపీఎస్ విధానం అనే ఉరితాడును తయారుచేసింది. 3 జీవోను తిబుల్ బెనిఫిట్స్‌ం అంటారు.

జీవో ఎంఎస్ నెంబర్ 653 ఫైనాన్స్ పెన్షన్-1 : ఇది 22-09-2004 అసెంబ్లీలో తీర్మానం జరిగింది. దీని ప్రాప్తికి 1-9-2004 తర్వాత ఉద్యోగంలో చేరినవారికి రివైజ్డ్ పెన్షన్ రూల్స్-1980 వర్తించవు. ఈ జీవో కారణంగా గ్రాడ్యుటీ, కమ్యూటేషన్‌ను కోల్పోతారు.

జీవోఎంఎస్ నెంబర్ 654 : 22-09-2004న తీర్మానం జరిగింది. ఈ జీవో ప్రకారం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగంలో చేరిన వారందరికి జీపీఎఫ్ రూల్స్-1935 వర్తించవు. పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ రాదు.

జీవో ఎంఎస్ నెంబర్ 654 : ఇది కూడా 22-9-2004న అసెంబ్లీలో ఆమోదించారు. ఈ జీవో ప్రాప్తికి ఈ పథకంలో ఉద్యోగి సీపీఎస్ చందా నెలనెలా తమ జీతం నుంచి రికవరీ చేయబడుతుంది. చందా బేసిక్ డీఏ మీద పది శాతంగా నిర్ణయించారు. ఉద్యోగుల చందాకు సమానంగా ప్రభుత్వం తన వాటాను జమ చేస్తుంది. ఈ రెండు మొత్తాలు న్యూపెన్షన్ స్కీం ట్రస్టుకు జమ చేస్తారు. వీరు తిరిగి ఫండ్ మేనేజర్ల (ఎస్బీఐ 34శాతం, యూటీఐ-32శాతం, ఎల్ఐసీ-34శాతం) ద్వారా వివిధ పెన్షన్ పథకాల్లో పెట్టుబడులు పెడతారు. అలా వచ్చిన మొత్తంలో ఉద్యోగి పదవీ విరమణ పొందేనాటికి జమ అయిన మొత్తంలో 60శాతం ఉద్యోగికి చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం యాన్యుటీ షేర్‌లో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ పెట్టుబడి నుంచి వచ్చే ఆదాయం ఆధారంగా ఉద్యోగి/అతని కుటుంబ సభ్యులకు పదవీ విరమణ పొందిన తర్వాత ఎంత మొత్తం వస్తుందో, ఎంత పెన్షన్ వస్తుందో ఖచ్చితంగా తెలియదు. ఈ జీవో పర్యవసానంగా ఉద్యోగి తన పదవీ విరమణ పొందిన తర్వాత సామాజిక, ఆర్థిక భద్రతను కోల్పోతాడు.

గ్రాడ్యుటీ : 2015 డిసెంబర్ 2న సదరు ఉద్యోగి ఏదైనా ప్రభుత్వ సంస్థగానీ, ప్రైవేట్ సంస్థలోగాని పనిచేస్తున్నప్పుడు, సదరు ఉద్యోగి ఆ సంస్థలో 240 రోజుల ఉద్యోగం చేస్తే అతను గ్రాడ్యుటీకి అర్హుడు. అంతేకాకుండా గ్రాట్యుటీ అతని హక్కుగా పేర్కొనటం జరిగింది.

పింఛన్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి. చంద్రచూడ్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ ధర్మాసనం డిసెంబర్ 17, 1982ఇచ్చిన సుప్రసిద్ధ చారిత్రాత్మక తీర్పులో వృద్ధాప్యంలో భద్రత కల్పించడం, ప్రభుత్వ బాధ్యతగా గుర్తించబడింది. పెన్షన్ గతంలో ఉద్యోగి చేసిన సర్వీసుకు బహుమానంగానే గాక వృద్ధాప్యంలో ఉద్యోగి అనాథగా మారకుండా సహాయపడేందుకు ఉద్దేశించబడింది.

ప్రాణం పోసుకున్న మెట్ట పంటలు


గణనీయంగా పెరిగిన సాగు

ఇబ్రహీంపట్నం : వరుస కరువుతో ఏటేటా పంటలు ఎండి దిగుబడులు తగ్గి తీవ్ర నష్టాలను చవి చూసిన ఇబ్రహీంపట్నం డివిజన్ రైతులు ఈ ఖరీఫ్ పంటలపై గంపెడాశలు పెట్టుకున్నారు. పెద్ద వర్షాలు కురవక చెరువులు కుంటల్లోకి నీరు రాకపోయినా అడపాదడపా కురుస్తున్న ఓ మోస్తరు, తేలికపాటి వర్షాలతో మెట్టలో పంటచేలు ఆశాజనకంగా ఉన్నాయి. జొన్న, మొక్కజొన్న పంటలు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. ఆముదం చేలు కూడా పూత దశలో ఉండగా వరి చేలు పిలకల దశలో ఉన్నాయి. పత్తిచేలు కూడా ఏపుగా పెరుగుతున్నాయి. మరో 15, 20 రోజుల్లో జొన్న, మొక్కజొన్న పంటలు కోతకు వస్తాయి. కాగా మరో వారంలో వర్షం కురిసినా ఈ పంటలు ఇంటికి చేరుతాయి. ఏనాడూ లేనిది ఈ ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ప్రధాన పంటలైన పత్తి 41,454 ఎకరాలు, వరి 9,322 ఎకరాలు, జొన్న 3,956 ఎకరాలు, మొక్కజొన్న 7,367, ఆముదం 2,898 ఎకరాల్లో సాగైంది. డివిజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 85 వేల ఎకరాలు కాగా మొత్తం పంటల సాగు 79,894 ఎకరాలుగా ఉంది. సాగు విస్తీర్ణం పెరగడానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పంటల పెట్టుబడి పథకం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. వచ్చే ఏడాది నుంచి ఈ పథకం అమలు కానున్నందున ఇప్పటినుంచే సాగుపై రైతులు దృష్టిసారించారు. చాలా కాలంగా బీడుగా ఉన్న భూములను ఈసారి సాగులోకి తెచ్చారు. ఈ డివిజన్‌లో మాడ్గుల మండలంలో పత్తి పంట సాగు గణనీయంగా అంటే 32,412 ఎకరాలు సాగు చేశారు. ఇక్కడ పత్తినే ప్రధాన పంటగా వేస్తున్నారు. ఇతర పంటలు, కూరగాయల సాగు పది శాతానికి మించలేదు.


ఇబ్రహీంపట్నంలో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట

ఆయకట్టు మాత్రం తడువ లేదు..

ప్రభుత్వం కూడా రైతాంగానికి ప్రోత్సాహం ఇస్తున్నందున పంటల సాగు కూడా పెరిగింది. బోరు బావుల కింద వరి, కూరగాయల పంటలు సాగు చేశారు. కాగా వర్షాలకు పత్తి, మొక్కజొన్న, వరిలో తెగుళ్లు సోకుతున్నాయి. చెరువుల్లోకి నీరు రానందున ఆయకట్టు బీడుగా ఉంది.



-ఖాజామియా, రైతు ఇబ్రహీంపట్నం

పంటల సాగుపై రైతుల ఆసక్తి..

ఈసారి వర్షాలు బాగానే కురుస్తున్నందున మెట్టలో పంటలు బాగానే ఉన్నాయి. రైతులు కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. కాగా చీడ పీడలపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సలహా చేస్తున్నం. ఈ ప్రాంతంలో పెద్ద వర్షాలు లేకపోయినా మెట్ట పంటలకు మంచి ఉపయోగంగా ఉంది.



- వై.శ్రావణ్‌కుమార్, ఏఈవో ఇబ్రహీంపట్నం

లక్ష్యం దిశగా పయనం

- పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత
- సామాజిక స్పృహతోనే ప్రజలతో మమేకం
- రాచకొండ కీర్తికి అఖండ జ్యోతి
- బడి గుడి సంస్కార కేంద్రాలుగా 'సమాజ నిర్మాణం'
- అక్షర యజ్ఞానికి శ్రీకారం చుడుతున్న సదా వెంకటరెడ్డి


అతను సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో నుంచి వచ్చిన యువకుడు. బాగా చదివి తనకంటూ సమాజంలో ఓ గుర్తింపు తెచ్చుకోవాలని సగటు మనిషి లాగే తాను తపించాడు. అందుకు గాను కష్టపడి ఉన్నత చదువులు చదివాడు. చదివిన చదువులకు మంచి ఉద్యోగం పొందే అవకాశాలు తలుపు తట్టాయి. కానీ తనవంతుగా సమాజానికి ఏదైనా చేయాలనే తపనతో జ్ఞానసరస్వతీ ఫౌండేషన్ స్థాపించాడు. లక్ష్యం దిశగా సదా వెంకటరెడ్డి ముందుకు సాగుతున్న పదేండ్ల పయనంపై ప్రత్యేక కథనం..

- యాచారం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలలో దాగి ఉన్న నిగూఢ ప్రతిభను వెలికితీసి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ది సమాజానికి అందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను లోకానికి చాటాలని ఉన్నత ఆశయంతో నిరంతరం శ్రమిస్తున్నా సదావెంకటరెడ్డి జీవనయానం ఆయన మాటల్లోనే.. మాది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి గ్రామం. మాది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు వన్నవాడ శారదమ్మ, రఘుపతి రెడ్డిల ముగ్గురు సంతానంలో నేను మొదటి వాడిని మిగతా ఇరువురు తమ్ముళ్లు ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. నా విద్యాభ్యాసం పదవ తరగతి వరకు స్థానిక పాఠశాలలోనే జరిగింది. ఇంటర్, డిగ్రీ నగరంలో జరిగిది. అనంతరం లా పూర్తి చేసిన అనంతరం జర్నలిజంలో డిప్లమా పూర్తి చేశా... లా పూర్తి చేయగా రెండు చేతుల నిండా డబ్బు సంపాధించే అవకాశముందని ఎవరైనా కాదనలేని విషయం. కాని నాకు డబ్బు సంపాదనకంటే పేదరికం కారణంగా విద్యార్థులు తమ ప్రతిభను కోల్పోకూడదని అలాంటి వాళ్లకు అండగా ఉండాలన్నదే ఆశయంగా పెట్టుకొని సాగుతున్నా.



లక్ష్యం క్యాంప్‌లో మాట్లాడుతున్న జేడీ లక్ష్మీ నారాయణ (ఫైల్)



పెద్ద చెరువుకు గంగా హారతి (ఫైల్)

స్ఫూర్తి కేంద్రంగా దేవాలయం

నా దృష్టిలో దేవాలయం అనేది మతానికి సంబందించిన విషయం కాదు. అది ముమ్మాటికి శక్తి కేంద్రంగా నేను భావిస్తా అందులో బాగంగానే 2006లో జ్ఞాన సరస్వతీ సేవాసమితి స్థాపించి మా ఊర్లో దాతల సహాయంతో శ్రీఅంజనేయ స్వామి, సరస్వతీమాత దేవాలయాల నిర్మాణం చేయడం జరిగింది. విగ్రహం, అమ్మ వారి ఆభరణలు అన్నింటికి కేవలం పాఠశాలల విద్యార్థుల సహాయంతోనే చేశాం. విద్యార్థుల వికాసం కోసం వారి భాగసామ్యంతోనే నిర్మించ బడ్డ జ్ఞాన సరస్వతీ దేవాలయంలో ప్రతి ఏటా వందలాది మంది చిన్నారులకు శ్రీవిద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా ఉచితంగా అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుంది.

భావితరాలకు 'సంస్కారం'

భారతీయ సంస్కృతి లో 15 ఏళ్లలోపు బాలబాలికలకు అందించే సంస్కారమే వారు ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగ పడుతుంది.అలాంటి సంస్కారం పిల్లలకు అందించడానికి గుడిని సూర్తి కేంద్రంగా బావిస్తున్నాం. పిల్లలకు ఉత్తమ సంస్కారం అందించే ప్రయత్నాలు జేస్తూ అమ్మఒడి బడి గుడి నినాదంతో సంస్కార వంతమైన సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుతున్నా.

పల్లె ఆణిముత్యాలకు పదును

ప్రభుత్వం బడుల్లో చదివే నిరుపేద విధ్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించిస్తూ వారిని పల్లె పిల్లలు ఆణిముత్యాలుగా సమాజానికి పరిచయం చేయాలన్నదే నా ప్రదాన ఆశయం... తల్లిదండ్రుల పేదరికం, నిరక్ష్యరాస్యత కారణంగానే వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి రావడం లేదు. ఇలాంటి విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. చదువుతో పాటు వారిలో దాగి ఉన్న అనేక ఇతర అంశాలైన యోగాసనాలు, వ్యాస రచన, ఉపన్యాసం, పాటలు, చిత్రలేఖనం, వేదగణితం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర ఆంశాలలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాం. ముఖ్యంగా వారిలో అలుముకున్న భయం పొగ్గడడం కోసం చర్చాగోష్టులు, ఉపన్యాసపోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిని చైతన్య పరుస్తుండటంతో పల్లె ఆణి ముత్యాలుగా రాణిస్తున్నారు.

లక్ష్యం దిశగా పదేండ్లు

ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ముందు చదువుకోవడానికి అనువైన వాతవరణం కల్పించే దిశగా విధ్యాశాఖ సమన్వయంతో ప్రతి ఏటా 450 మంది విద్యార్థులకు ముందుగా పోటీ పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసి 40 రోజుల పాటు లక్ష్యం శిబిరం పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వారికి ఉచిత భోజనం స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 3500 మందికి లక్ష్యం క్యాంపు ద్వారా శిక్షణ ఇప్పించగా వారిలో నుండి అధిక సంఖ్యలో ప్రతిష్టాత్మకమైన ట్రి పుల్ ఐటీలో సీట్లు సాధించడం నాకు ఎంతో తృప్తినిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సమాజానికి అందించాలన్నదే నాముందున్న లక్ష్యం.

ప్రతిభ పురస్కారం

సర్కారు బడుల్లో చదివి పదవ తరగతిలో అత్యుత్తమ పలితాలు సాధించిన విధ్యార్థులకు ప్రతిభపుర స్కారాలందిస్తున్నాం. అత్యధిక మార్కులు సంపాదించిన పల్లెపిల్లలను ఆత్మీయ ప్రతిభాపురస్కారాలతో ప్రతి ఏడాది సన్మానిస్తున్నాం. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులను సంస్కారవంతులుగా సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం శ్రమిస్తున్న. 15 ఏళ్లలోపు పిల్లల్లో సంస్కారం నేర్పితే మున్ముందు వారు జీవితంలో ఎన్ని అవాంతరాలు వచ్చినా ధైర్యంగా నిలబడి కష్టాలను తీర్చుకోవడంతో పాటు తోటి వ్యక్తికి సాయపడేలా చిన్నారులను చైతన్యం చేయడం కోసం శ్రమిమిస్తున్నాం.

సాయం చేసే చేతుల కోసం వారధి

సాయం కావాల్సిన వారికి సాయం చేసే చేతులను అనుసందానం చేయడం కోసమే వారధి కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం. ఇందులో విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు బాలికలకు సైకిళ్లు అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంకోసం దాతల సహాయ సహకారం తీసుకోవడం జరుగుతుంది. జ్ఞాన సరస్వతి సేవా సమితి విజయం వెనుక దాతల సహకారం మాత్రం మరువలేనిది. ఉన్నత ఆశయంతో ముందుకు సాగుతుంటే ఎందరో ఆత్మీయలు తమవంతుగా సహకారాలు అందిస్తూ చేయుతనిస్తున్నారు. ఈ సంస్థ విజయం వెనుకా ముందు కూడా వారే ఉన్నారన్నది నిజం.



జస్టిస్ చంద్రకుమార్‌తో సదావెంకట్ రెడ్డి (ఫైల్)

రాచకొండ కీర్తికి అఖండ జ్యోతి

వందల సంవత్సరాల క్రితం ఎంతో వైభవోపేతంగా వెలిగి యావత్ తెలంగాణకే తలమానికంగా ఉన్న రాచకొండ ఏండ్ల తరబడి పాలకుల నిరాధరణకు గురవుతుంది. నాటి స్ఫూర్తి వంతమైన రాచకొండ వైభవాన్ని భావితరాలకు అందించాలనే సత్ సంకల్పంతో ప్రతి ఏటా వీరపట్నం అఖండ పేరుతో ఇబ్రహీంపట్నం పెద్దచెరువుకు గంగా హారతి ఇచ్చి అఖండ జ్యోతిని రాచకొండ వరకు తీసుకెళ్లడం ప్రతి సంవత్సరం చేస్తూనే ఉన్నాం. తెలంగాణలో తోలి భోనం గోల్కొండ నుండి తీస్తున్నట్లుగానే అంతకంటే పురాతనమైన వీర చరిత్ర కల్గిన రాచకొండ రాజుల ఆరాధ్య దైవం సరలమ్మకు తొలిభోనం అందేలా ప్రయత్నాలు చేస్తున్నాం.

భావి తరాలకు ఆధారం మొక్క

పర్యావరణ పరిరక్షణలో చెట్లకున్న ప్రాధాన్యత గుర్తు చేస్తూ భావితరాలకు బాటలు వేయాలనే సత్ సంకల్పంతో విధ్యార్థి దిశనుండే వారికి సామాజిక స్ఫూర్తి కల్గించే దిశగా పని చేస్తున్నాం. ఇప్పటి వరకు వివిధ పాఠశాలలో రెండువేలకు పైగా చెట్లు నాటడమే కాకుండా వాటికి ట్రీగార్డ్సుతో రక్షణ కల్పించి ప్రతి మొక్కను బతి కించ గలిగాం. విధ్యార్థులకు అవసర మైనటువంటి పంచవటి పేరుతో ఉన్నటు వంటి వేప, ఉసిరి, రావి, జమ్మి, ఏకబిల్వ వృక్షాలను ప్రత్యేకంగా నాటుతున్నాం.

విద్యార్థుల వికాసం కోసం..

విద్యార్థులకు మూడొందల అరవై రోజుల పాటు నిరంతర అక్షర యజ్ఞం జరిగేలా ప్రయత్నాలు ముమ్మరం చేశాం. అందుకు గాను వినోభా డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి సహకారంతో ఐదెకరాల స్థలంలో సాధన కుటీర్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే నిరంతర యజ్ఞం ప్రారంభం కానుంది.

చదువుతోనే పేదరికం నిర్మూలన

కేవలం సమాజంలో నిరక్షరాస్యత కారణంగానే పేదరికంతో జనం బాధపడుతున్నారు. తమ కష్టాలు తీర్చుకోవడం కోసం పొద్దన్నక రాత్రనక శ్రమించినా జనం పేదరికంలో మగ్గుతున్నారు. అదే పేద పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే వారు ఏదో ఒక చోట ఉద్యోగం సద్యోగం చేసి కాలంగడుపుతారు. నాలుగు పైసలు సంపాదించి పేదరికం నుంచి బయటకొస్తారన్నదే నా భావన.



ప్రతిభా పురస్కారాలలో మాట్లాడుతున్న అప్పటి కలెక్టర్ వాణిశ్రీ (ఫైల్)



దిగొచ్చిన 'ఆపిల్'



ఆమనగల్లు : పోషకాల పండుగా ప్రసిద్ధిగాంచిన ఆపిల్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి వస్తున్నాయి. గత నెలలో 30 నుంచి 40 రూపాయలు ధర పలికిన ఆపిల్స్ నేడు సైజు, రకాన్ని బట్టి మార్కెట్లో రూ. 10 నుంచి 15వరకు లభిస్తున్నాయి. అందుబాటులో ఉన్న ఆపిల్ ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకు, రోగ్రస్థులకు ఆనందాన్ని కలిస్తున్నది. ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి, ఆమనగల్లు-మాడ్గుల రహదారిలో పదిరోజులుగా ఆపిల్స్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్థానిక వ్యాపారులు హైదరాబాద్ మార్కెట్ నుంచి ఆపిల్ పండ్లను హోల్‌సెల్‌గా కొనుగోలు చేసి తీసుకు వస్తున్నారు. రవాణా ఖర్చు, కూలీ గిట్టుబాటు చూసుకొని వాటిని విక్రయిస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆపిల్ విక్రయాలతో వందలాది మంది మహిళలు జీవనోపాధి పొందుతున్నారు. ప్రధాన రహదారిపై ఆయా విక్రయాలు ప్రముఖ ఫ్రూట్ మార్కెట్లుగా తలపిస్తున్నాయి. ధర తగ్గడంతో వాటి విక్రయాలు ఊపందుకున్నాయి. ఆమనగల్లు పట్టణం ఏళ్ల కాలం నుంచి పండ్ల విక్రయానికి ప్రసిద్ధి అని చెప్పుకోవచ్చు. ఇక్కడ చాలమంది మహిళా వ్యాపారులు పండ్ల విక్రయాలతో కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తున్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!



'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.



- ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.
- కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతీ

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. ఖాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
SVC సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహుదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS GLOBAL CINEMAS LLP.,





PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
BIG Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ATTAPUR ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | **షెహన్ షా** - హెచ్ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కెజెఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		

సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
BIG Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

BVK MULTIPLEX **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC **మహాలక్ష్మి** 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



అంజలి - సికింద్రాబాద్
PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
BIG Cinemas AMEERPET - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN **శ్రీదేవి** మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	T ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్	SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	**ఆదిలాబాద్**
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - ఆదిలాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	శ్రీనివాస - మంచిర్యాల
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	నారాయణ ఎ/సి - నిర్మల్
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	**మెదక్**
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	సీతారామ ఎ/సి- సిద్దిపేట
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	మోహన్ -జహీరాబాద్
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	**రంగారెడ్డి**
		తిరుమల - సూర్యాపేట్	లక్ష్మి ఎ/సి - తాండూర్
		వసుంధర - భువనగిరి	భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK

నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15

కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00

సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM

సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM


నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30	Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	ASR Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మీ ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemas ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
Cinemas ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిల్మ్స్ - 9030161717, 9912233279

అమాత్యుని హామీలు నీటి మూటలేనా?

- చేవెళ్ల, శంషాబాద్‌లో బస్ డిపో ఏమైంది..?
- విస్తరణకు నోచుకోని షాద్‌నగర్ బస్‌స్టేషన్
- చాలీ చాలని బస్సులు... ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలో ఆర్టీసీ డిపోల నిర్మాణాలు, బస్‌స్టేషన్ల ఆధునీకరణ, విస్తరణ పనులు అడుగు ముందుకు పడలేదు. రోజు రోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసి యాజమాన్యం సరైన సదుపాయాలు కల్పించలేక పోతుంది. చేవెళ్ల, శంషాబాద్ పట్టణంలో బస్‌డిపోల నిర్మాణాలు కలగా మిగిలిపోయాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు. కానీ బస్ డిపోలు ఏర్పాటు విషయం కలగానే మిగిలింది. షాద్‌నగర్ బస్టేషన్ విస్తరణకు నోచుకోవటం లేదు. కడ్తాల, మాడ్గుల, తలకొండ పల్లిలో బస్టేషన్లు ఏర్పాటు కాలేవు. శంషాబాద్, చేవెళ్ల బస్టేషన్‌లు విస్తరణకు నోచుకోలేదు.

చేవెళ్ల బస్‌డిపో నిర్మాణంపై రాష్ట్ర రవాణ శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి ఇచ్చిన హామీ నీటి మూటలుగానే మిగిలి పోయాయి. ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బస్‌డిపో నిర్మాణం కోసం ఇచ్చిన హామీలు నెరవేరలేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ బాటలో భాగంగా చేవెళ్లకు వచ్చిన నాటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి 2012 డిసెంబర్ 5 తేదీనా చేవెళ్ల బస్‌డిపో ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. బస్‌డిపో నిర్మాణం కోసం రూ. 4.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. డిపో ఏర్పాటు కోసం ఆర్టీసీ అధికారులకు 8-14 ఎకరాల భూమి అప్పగించగా.. ఆ స్థలంలో హద్దురాళ్లు పాతారు. ప్రస్తుతం హద్దురాళ్లు కూడ కింద పడిపోయాయి. బస్‌డిపో ఏర్పాటుకోసం షాబాద్ చౌరస్తాలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, అధికారులు స్థలాన్ని పరిశీలించారు. స్థలాల ఎంపికలో రాజకీయ రంగు పులుముకోవటంతో.. బస్‌డిపో ఏర్పాటు జరగలేదు.

సమస్యల వలయంలో చేవెళ్ల బస్‌స్టేషన్...

చేవెళ్ల ఆర్టీసీ బస్టేషన్ సమస్యల వలయంలో చిక్కుకుంది. పలు సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. కంపు వెదజల్లుతుంది. ఎక్కడ చూసినా చెత్తాచెదారం కనిపిస్తుంది. కనీసం బస్టేషన్‌లో తాగేందుకు గుక్కెడు మంచ నీరైనా లభించటం లేదు. ఉన్న మూడు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారాయి. బస్టేషన్‌లో ప్రయాణీకులు కూర్చునేందుకు కుర్చీలు లేవు. ప్యాన్లు, లైట్లు కూడాలేవు.

పెరిగిన రద్దీ.. సరిపోని బస్‌స్టేషన్..

30 ఏళ్ల క్రితం నిర్మించిన బస్టేషన్ నేడు పెరిగిన ప్రయాణీకులకు సరిపోవటం లేదు. కేవలం ఐదు ప్లాట్ ఫామ్‌లు బస్సులు నిలిపేందుకు సరిపోవటం లేదు. చేవెళ్ల


శంషాబాద్ బస్‌స్టేషన్ దుస్థితి ఇలా..

ప్రాంతంలో సుమారు 20 వరకు ఇంజనీరింగ్ కళాశాలలు, రెండు ప్రైవేట్ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఉన్నాయి. పీఎస్, యుపీఎస్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 72 ఉండగా ప్రైవేట్ పాఠశాలలు 15 వరకు ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే విద్యార్థుల సంఖ్య వేలల్లో ఉంటుంది. సాయంత్రం వేళలో బస్టేషన్ విద్యార్థులతో కిటకిట లాడుతుంది. వీరికి సరిపడా బస్సులు ఉండవు. ఉదయం, సాయంత్రంలో టాప్‌టూ బాటమ్ వరకు విద్యార్థులు ప్రమాదపు అంచునా నిలబడి ప్రయాణం చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తోపుకుని బస్సులోకి వెళ్లటంతో చిన్నపిల్లల పరిస్థితి దారుణంగా మారింది. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఆర్టీసీ బస్సులో వెళ్లాలంటే గగణంగా మారింది. మండలంలోని ఎనికెపల్లి, దామరిగిద్ద, కందాడ, తదితర బస్టేజీల వద్ద బస్సుల కోసం తచుచూ విద్యార్థులు రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్నారు.

సబర్బన్‌బస్సు చేవెళ్ల వరకు వచ్చేనా ?

మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామం వరకు వస్తున్న సబర్‌బన్ బస్సు చేవెళ్ల వరకు నడిపించాలని ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు. సబర్‌బన్ బస్సును చేవెళ్ల వరకు పొడిగించేలా కృషి కృషిచేస్తామని చెప్పిన నేతలు నేడు విస్మరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పంధించి చేవెళ్ల వరకు సబర్‌బన్ బస్సును పొడించాలని కోరుతున్నారు. ప్రస్తుతం వస్తున్న మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు ప్యాసింజర్ చార్జీలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


విద్యార్థుల ఫుట్‌బోర్డు ప్రయాణం

శంకుస్థాపనకే పరిమితం

చేవెళ్ల బస్టేషన్‌ను ఆధునీకరించేందుకు ఏడాదిన్నర క్రితం మంత్రి మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేసినా ఇంత వరకు గంపెడు మట్టికూడా తీయలేదు. పనులు ప్రారంభించలేరు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బస్టేషన్‌ను ఆధునీకరించాలని కోరుతున్నారు.

విస్తరణకు నోచుకోని షాద్‌నగర్ బస్‌స్టేషన్

నాటి సీఎం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఐదు బస్సులతో డిపోను ఏర్పాటు చేశారు. అదే సమయంలో 4 ప్లాట్‌పామ్‌లతో బస్‌స్టేషన్ నిర్మాణం జరిగింది. నాటి నుంచి నేటి వరకు డిపో బస్సుల సంఖ్యతో పాటు ఇతర బస్సుల డిపోల రాకపోకలు పెరిగాయి. కానీ.. బస్టేషన్ విస్తరణ జరగలేదు. బస్‌స్టేషన్ విస్తరణకు సంబంధించి రాష్ట్ర మంత్రులు, ఆర్టీసి ఉన్నతాధికారులు ఇచ్చిన హామిలు కార్యరూపం దాల్చలేవు.

శంషాబాద్‌లో బస్‌డిపో ఏర్పాటయ్యేనా?

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ పట్టణంలో నేటికి బస్‌డిపో లేక పోవటం శోచనీయం. ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న బస్టేషన్ కూడా ఆధునీకరణకు నోచుకోవటం లేదు. 30 ఏళ్లుగా బస్‌డిపో నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. జిల్లాలోని మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల కనీసం బస్టాండ్లకు కూడా నోచుకోవటం లేదు. ప్రయాణికులు ఎండలో.. ఎండుతు, వర్షాకాలం వానలో తడుస్తు రోడ్డుపైనే నిలబడుతున్నారు.

హామీలను నిలబెట్టుకోవాలి..



చేవెళ్ల బస్ డిపో ఏర్పాటుతో పాటు చేవెళ్ల బస్టేషన్‌ను ఆధునికరిస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలి. బస్‌డిపో లేక పోవటంతో పలు ఇబ్బందులు నెలకొంటున్నాయి.

- గుడుపల్లి రవికాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు

శంషాబాద్‌లో బస్ డిపోను ఏర్పాటు చేయాలి

శంషాబాద్‌లో వెంటనే బస్ డిపోను ఏర్పాటు చేయాలి. ఆర్టీసి యాజమాన్యం పట్టించుకోవాలి.మంత్రి మహేందర్‌రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి. డిపో నిర్మాణం కోసం 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు ఉన్నా.. నేటికి బస్‌డిపో లేక పోవటం శోచనీయం. బస్‌స్టేషన్‌ను ఆధునీకరించాలి.

- శ్రీధర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు


బోటింగ్ చేస్తున్న ఎంపీ

కోట్‌పల్లి ప్రాజెక్ట్‌లో తెర పడవను ప్రారంభించిన ఎంపీ

ధారూరు : ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్ట్ వద్ద ఆదివారం సాయంత్రం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెర పడవ (హెయిర్‌బోటు) ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. కాయకింగ్ బోటింగ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌వద్ద నిర్వహిస్తున్న బోటింగ్‌లో భాగంగా ఒక తెరపడవను ఎంపీ ప్రాజెక్ట్‌లోకి లాంఛనంగా వదిలారు. అనంతరం అదే తెరపడవలో కూర్చోని ప్రాజెక్ట్ నీటిలో కొంత సేపు ఆయన విహరించారు.ఈ బోటు విజయవంతంగా కొనసాగిస్తే మరో పది తెర బోట్లను ప్రాజెక్ట్ నీటిలో తిప్పుతామని ఆయన తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్లాస్టిక్ బోట్లకు భిన్నంగా ప్రాజెక్ట్‌కు వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ తెర బోటును తీసుకువచ్చామన్నారు. ఎంపీ వెంట జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి రాములు, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లనందు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా సమన్వయ సమితీల ఇన్‌చార్జిగా మంత్రి మహేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల రైతు సమన్వయ సమితీల ఏర్పాటుకు రవాణా శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ జిల్లా, మండల, గ్రామ, స్థాయిలో రైతు సమన్వయ సమితీల ఏర్పాటకు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు మూడు జిల్లాల్లో నోడల్ అధికారులుగా కలెక్టర్లు ఉండగా ఆయా జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయి సమన్వయ సమితికి ఎంపికతో పాటు, ప్రతి జిల్లాలో 24 మంది, ప్రతి మండలంలో 24 మంది, ప్రతీ గ్రామంలో 15 మందితో కూడిన రైతు సమన్వయ సమితీ ఏర్పాటు చేస్తున్నారు. భూ సర్వే కోసం రైతు సమన్వయ సమితి కృషి చేయనున్నాయి. అలాగే పంటల సాగుకు, భూసార పరీక్షలతో పాటు రానున్న రోజుల్లో రైతులకు అందే పథకాలను సమితి సకాలంలో సరైన విధంగా అందేలా చర్యలు తీసుకుంటుంది.

ఒకే ఊరు.. రెండు పేర్లు

- వాడుకలో రెండు పేర్లు
- ప్రభుత్వ భవనాలకూ వేర్వేరు నామాలు


ఎరన్‌పల్లి పేరుతో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం
అప్పాయిపల్లి పేరుతో ఉన్న పాఠశాల

కొడంగల్‌రూరల్: సాధారణంగా ఏ గ్రామానికైనా ఒకే పేరు ఉంటుంది. కానీ ఆ గ్రామానికి మరో పేరు ఉంది. రెండు పేర్లతో వాడుకలో ఉపయోగించడం గమనార్హం. ప్రస్తుతం గ్రామంలో శుభకార్యాలు, పెళ్లి పత్రికలు, ఇతర పనులకు ఈ రెండు పేర్లను వారికి ఇష్టమొచ్చిన విధంగా పెట్టుకుంటుండం విశేషం. ఇది ఎక్కడ ఉందని అనుకుంటున్నారా... కొడంగల్ మండలంలోని ఎరన్‌పల్లి గ్రామ పంచాయతీ. దీన్ని అప్పాయిపల్లి పేరుతో పిల్చుకుంటున్నారు.

కొత్త వారికి ఆసక్తి...



గ్రామానికి రెండు పేర్లు ఉండడంతో ఈ గ్రామానికి బంధువులు, కొత్తగా ఎవరైన వస్తున్నప్పుడు అడ్రస్ కోసం అప్పాయిపల్లి అని అడిగితే ఎరన్‌పల్లి గ్రామమా... అని అడిగితే విన్న వారికి ఆసక్తిగా ఉంటుంది.

- వెంకటయ్య, గ్రామస్థుడు